


సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper





సంకలనం : తెలుగుదేశం పార్టీ | 19 నవంబరు 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 268




సీమ ఉద్యమ ముసుగులో

## జగన్ కూలీల చిల్లర రాజకీయాలు

5

- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



జగన్ కబ్జాలో

## ఆక్వా రంగం

7

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమా

# ఎవడ్రా రాయలసీమ ద్రోహి?



- కుల, మతాల చిచ్చుతో పబ్బం గడుపుకుంటావా?
- ఇది పులివెందుల కాదు... తరిమితరిమి కొట్టిస్తా
- రాయలసీమకు ఎవరేం చేశారో తేల్చుకుందాం రా!
- నీ పుట్టుకే అబద్ధాలపుట్ట... బతుకంతా నేరమయం
- పోలీసులూ... మీ వల్లకాకపోతే మేమే చూసుకుంటాం!
- వైసిపి పేటిఎం బ్యాచ్ నిరసనలపై నిప్పులు చెరిగిన చంద్రన్న

4

# నేడు టిడిపి రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశం

- రాష్ట్రవ్యాప్తంగా 500మంది ప్రతినిధుల రాక
- కీలకాంశాలపై సమావేశంలో చర్చ
- రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమానికి శ్రీకారం

వివరాలు 7 లో



# మహాపురుషుడి మైలురాళ్లు



## మొదటి సినిమా

24 నవంబర్ 1949న
“మన దేశం”
విడుదలతో
వెండితెరకు
పరిచయమైన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### 'మెరుగు' ప్రత్యేక కార్యక్రమం

పోటీ పరీక్షలు రాసే వారిలో నైపుణ్యం పెంచడం కోసం గ్రాడ్యుయేషన్ మొదటి సంవత్సరం నుండే ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభించారు మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



ప్రపంచం నలుదెసలా తెలుగువాడు
ఎక్కడికి వెళ్లినా విజయకేతనం ఎగురవేయాలి.
అదే నా ఆకాంక్ష
#100YearsOfNTR #NTRLivesOn




ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?
133
98.4% హామీల అమలు అంటే ఇదేనా?
FAIL
ప్రభుత్వ ఉద్యోగులు
సైనికులు, మాజీ సైనికులు చట్టం వారికి కల్పించిన రాయితీలు / హక్కులు కూడా పొందలేని పరిస్థితుల్లో ఉన్నారు. వీటిని మారుస్తూ వీరికి గౌరవమిస్తూ ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
నేడు
ప్రత్యేక సెల్‌ను ఒక్క జిల్లాలో కూడా ఏర్పాటు చేయలేదు - మాజీ సైనికుల భూములను మింగేస్తున్న వైసీపీ నేతలు
ఉద్యోగులను నిట్టనిలువునా వంచించిన జగన్‌రెడ్డి

# ఎవడ్రా రాయలసీమ ద్రోహి?

- కుల, మతాల చిచ్చుతో పబ్బం గడుపుకుంటావా?
- ఇది పులివెందుల కాదు... తరిమితరిమి కొట్టిస్తా?
- రాయలసీమకు ఎవరేం చేశారో తేల్చుకుందాం రా!
- నీ పుట్టుకే అబద్ధాలపుట్ట... బతుకంతా నేరమయం
- పోలీసులూ... మీ వల్లకాకపోతే చెప్పండి, మేమే చూసుకుంటాం!
- వైసిపి పేటీఎం బ్యాచ్ నిరసనలపై నిప్పులు చెరిగిన చంద్రన్న



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

ఎవడ్రా రాయలసీమ ద్రోహి...రాయలసీమను రతనాల సీమను చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.... రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్రంలో కుల, మతాల చిచ్చుపెట్టి చలికాచుకొనే నువ్వు రాజకీయం చేయాలనుకుంటున్నావా? ఇదేం పులివెందుల అనుకుంటున్నావా... తరిమితరిమి కొట్టిస్తా... వైసిపి గూండాల్లారా బట్టలిప్పి కొట్టిస్తా... మర్యాదకు మర్యాద, దెబ్బకు దెబ్బ అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు నిప్పులు చెరిగారు.

కర్నూలులో టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ సమయంలో కొందరు వైసిపి పేటిఎం బ్యాచ్ కార్యాలయం వెలుపల నల్లజెండాలు చూపుతూ చంద్రబాబునాయుడుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ఆగ్రహోద్రు డైన చంద్రన్న ఉగ్రనర సింహుడయ్యారు. ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడా నికి నా ప్రాణం పోయినా లెక్కపెక్కను, నేను కనుసైగ చేస్తే మీ బట్టలూడదీసి కొడతారంటూ తీవ్రస్వరంతో హెచ్చరించారు. పోలీసు వ్యవస్థ నాశనమైంది, ఇక్కడ ఎస్పీ ఏంచేస్తున్నారు? మీరు ఎవరికి కాపాలా కాస్తున్నారు? కబ్జాదారులకు, అవినీతిపరులకు కాపలా కాస్తున్నారు. మీకు ఐపిఎస్ ఇవ్వడం దండగ, ఎవడు రాయలసీమ ద్రోహో ఇక్కడే తేలుస్తా, రాయలసీమను దోచుకున్న దొంగ జగన్మోహన్ రెడ్డి. ఇక్కడి ఇసుక, మద్యం, భూములు వాళ్లకే కావాలి. పేరు రాయలసీమది, దోపిడీ జగన్ రెడ్డిది. క్వార్టర్ బాటిల్, బిర్యానీ ప్యాకెట్ లకు అమ్ముడుపోయే పేటిఎం బ్యాచ్ జగన్మోహన్ రెడ్డి అమరా వతి రాజధానిని ఒప్పుకున్నపుడు ఎందు కు మాట్లాడలేదు? ఎవరు రాష్ట్రానికి మేలు చేస్తారు, ఎవరు ద్రోహం చేస్తు న్నారో మేథావులంతా ఆలోచించాలి. ఆదోని, ఎమ్మిగనూరులో నిన్న వేలమంది వచ్చారు, ఈరోజు మీటింగ్ లేకపోయినా పెద్దఎత్తున జనం వచ్చారు... అది తెలుగుదేశం పార్టీ పవరంటే అంటూ చంద్రబాబునాయుడు విరుచుకుపడ్డారు. 10శాతం టిడ్కో ఇళ్లు పూర్తిచేయలేని వాడు మూడురాజధానులు కడతాడా? ఏంమనిషవయ్యా నువ్వు? నీ పుట్టికే అబద్దాల పుట్ట, నీ చరిత్రే అబద్ధాల బతుకు. పోలీసులారా... మీకు యూనిఫాం ఎందుకు, మీ వల్ల కాకపోతే చెప్పండి, మేమే తేల్చుకుంటాం... నాటకాలాడొద్దు. ఎవడు రాయలసీమ ద్రోహో ఇక్కడే తేలుస్తానని కన్నెర్ర చేసే సరికి వైసిపి పేటిఎం బ్యాచ్ తోకముడిచి పారి పోయింది.

## అసమర్ధ ముఖ్యమంత్రి పాలనకు పాడుబెట్టిన టిడ్కో ఇళ్లే సాక్ష్యం

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ధ్వజం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)

ఒక అసమర్థ, చేతగాని ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే పరిపాలన ఏ విధంగా ఉంటుందో మొండిగోడలతో మిగిలిన టిడ్కో ఇళ్లను చూస్తే తెలుస్తోంది. జగన్ రెడ్డి విధ్వంసపాలనకు ఇక్కడున్న టిడ్కో హౌసింగే ఒక ఉదాహరణ అని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. కర్నూలులోని టిడ్కోగృహాల సముదాయాన్ని చంద్రబాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఆయన ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వ హయాంలో కర్నూలులో పదివేల టిడ్కో ఇళ్ల నిర్మాణం ప్రారంభించాం. 90 శాతం పూర్తయ్యాయి. ఇది 580 కోట్ల రూపాయల ప్రాజెక్టు. అందరికీ ఇళ్లు కట్టించాలన్న ఉద్దేశంతో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లక్షా 50 వేల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చింది. దాన్ని ఆసరాగా తీసుకొని నేనూ లక్షా 50 వేలు వేసి మనకు ల్యాండ్ ఉంటే గవర్నమెంటు అక్విజేషన్ చేసి మంచి వాతావరణంలో ఇళ్లను ప్రారంభించాం. మధ్యతరగతి గేటెడ్ కమ్యూనిటీ ఏర్పాటు చేయాలని ప్రారంభోత్సవం చేశాం. పేదవారికి సొంతింటి భావన ఉంటుంది. ఇక్కడ ఇళ్లకు రియల్ ఎస్టేట్ వ్యాల్యు ఉంటుంది. ఇంటీరియర్ కూడా బ్రహ్మాండంగా తయారు చేశాం. కమ్యూనిటీ హాల్, ప్రైమరీ సెంటర్, అంగన్వాడీ, స్కూల్స్ పెట్టాం. టిడిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 3.10లక్షల టిడ్కో ఇళ్లు నిర్మించాం. పది శాతం పూర్తి చేసివుంటే లబ్ధిదారులకు ఇవ్వడానికి అనుకూలంగా ఉండేవి. చాలా చోట్ల గృహ ప్రవేశాలు కూడా చేశారు. పేదవారికి ఇచ్చేసివుంటే మూడు, నాలుగు లక్షల ఆస్తి అయ్యేది. ఇప్పుడు మొత్తం పోయే పరిస్థితికి వచ్చింది. ఈ టిడ్కో ఇళ్ల లోపలికి వెళ్లి చూస్తే అంతా తుప్పు పట్టిపోయాయి. గదులన్నీ బూజు పట్టి ఉన్నాయి. ఎంతో డబ్బు పెట్టి కట్టిన ఇళ్లు పనికిరాకుండా చేశారు. దుర్మార్గంగా బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఆ స్కీమ్ కూడా నిలిచిపోయింది. గవర్నమెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా లక్ష్యానికి తూట్లు పొడిచారు. లేబర్ కాస్ట్ పెరిగింది. ఇప్పుడు నిర్మిస్తున్న ఇళ్లకు గతంకంటే తగ్గించి ఇస్తే ఎలా ఇళ్లు కట్టుకోగలరు? పక్కాగృహాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదు. ల్యాండ్ ఎక్విజేషన్ చేశానని చెప్పుకుం టున్నారే తప్ప ఉపయోగంలేదు. కొండలు, గుట్టలు, అడవులు, చెరువుల్లో స్థలాలు ఇచ్చారు. వాటి వల్ల ఉపయోగం లేదని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.



# తెలుగుదేశం పార్టీకి బిసిలే వెన్నెముక

## వారికి అన్నివిధాలా న్యాయం చేసింది మేమే! ◆ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కర్నూలు)



వెనుకబడిన వర్గాలకు వెన్నెముక తెలుగుదేశంపార్టీ.వారికి అన్నివిధాలా న్యాయం చేసింది మనమే. బిసిలకు అన్యాయం చేసిన పార్టీ వైసీపీ అని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. కర్నూలులోని టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులతో చంద్రబాబునాయుడు శుక్రవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా పలువురు స్థానిక వైసిపినేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రారంభం నుండి పేదల పార్టీ తెలుగుదేశం. మొట్టమొదట భారతదేశ చరిత్రలో 25 కేంద్రాలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుంది. ఆ తరువాత ఇది చాలదని గ్రహించి 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుంది. 33శాతం నుండి 25శాతానికి తగ్గించిన నీచచరిత్ర ఈ జగన్మోహన్‌రెడ్డిదని అన్నారు.

### బిసిలకు గుర్తింపు తెచ్చింది టిడిపినే

వెనుకబడినవర్గాలకు సమాజంలో గుర్తింపు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని చంద్రబాబునాయుడు అన్నారు. వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలనేదే తెలుగుదేశం లక్ష్యం. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆదరణ పథకాన్ని పెట్టాను. బీసీ సబ్‌ప్లాన్ తీసుకొచ్చాను. రాజకీయ ప్రాముఖ్యతను ఇచ్చాం. రెండు రాష్ట్రాల్లోపార్టీ అధ్యక్షులు బీసీలే ఉన్నారు.ఏపీలో అచ్చెన్నాయుడుఉంటే, తెలంగాణలో జ్ఞానేశ్వర్ ఉన్నారు. అదే టిడిపి చిత్తశుద్ధి, ఘనత. వైసీపీ బిసి సంక్షేమంపై చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలు. 50 కార్పొరేషన్లు పెట్టి ఆ కార్యాలయాల్లో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వలేదని చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు.

### రాజకీయ రౌడీలొస్తున్నారు జాగ్రత్త!

ఇటీవల రాజకీయ రౌడీలు వస్తున్నారు... జాగ్రత్తగా ఉండాలి... అణచివేయడం కష్టం కాదు.. రౌడీలు, గూండాలు, ఫ్యాక్షనిస్టులను ఉక్కుపాదంతో అణచి వేసినపార్టీ తెలుగుదేశం అని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఆడబిడ్డల పట్ల వైసిపి కామాంధులు ఇష్టానుసారం ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ధర్మాన్ని కాపాడేందుకు అందరూ ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నేను ఒంటరి వాడిని కాదు.. ఐదు కోట్ల మంది ఆశీస్సులు తమకు ఉన్నాయని తెలిపారు. అయితే నేను వైసీపీ మాదిరి చిల్లర రాజకీయాలు చేయబోనని తెలిపారు.

### వైసిపిలో దొంగలు, కబ్జాకోరులు!

వైసీపీ నాయకులంతా దొంగలు, దోపిడీదారులు, రౌడీలు,కరడుగట్టిన నేరస్థులు, భూకబ్జాదారులు. ఇటీ వల రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు అధికమయ్యా యి. వైసీపీలోని ఛోటా మోటా నాయకులందరూ కూడా దొంగల్లా తయారయ్యారు. రాష్ట్రాన్ని నాశనం చేశారు. ప్రజలంతా అందరూ ఒకేమాట మీద ఉండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని అన్నారు. టిడిపి హయాంలో ఊర్దూ యూనివర్శిటీ తెచ్చాను. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేశానని చెప్పారు.

### అది విశాఖపై ప్రేమ కాదు!

వైసిపి దొంగలు ఇప్పుడు విశాఖను రాజధాని చేస్తామంటున్నారు. అది విశాఖ ప్రజలపై ఉన్న ప్రేమ కాదు, అక్కడి భూములపై ఉన్న ప్రేమ అని చంద్రబాబునాయుడు దుయ్యబట్టారు. వైసీపీ నాయకులు అనేక చోట్ల భూములు కబ్జా చేశారు. వారి నాటకాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. అధికారంలోకి వచ్చా ఓక ఎవరినీ వదిలిపెట్టం, తప్పకుండా చర్యలు తీసుకుంటాం. దోచుకో దాచుకో అనే కార్యక్రమం మొదలుపెట్టారు. అందరూ రేపటి నుంచి పార్టీ అభివృద్ధి కోసం సైనికుల్లా పనిచేయాలి. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించాలని చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు.

# సీమ ఉద్యమ ముసుగులో జగన్ కూలీల చిల్లర రాజకీయాలు

- హైకోర్టు కోసం వైసీపీ నాయకులను ఎందుకు నిలదీయలేదు?
- సీమ ప్రాజెక్టుల పనులు ఆగితే నోరుతెరవని కుహనా మేధావులు
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు



అనంతపురం, నవంబరు 18(చైతన్యరథం): రాయలసీమ ఉద్యమం ముసుగులో కొంతమంది వై.ఎస్.జగన్‌రెడ్డి కూలీలు చంద్రబాబుపై విషం కక్కుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు విరుచుకుపడ్డారు. అనంతపురంలోని స్వగృహంలో శుక్రవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... కర్నూలులో కొంతమంది సీమ ద్రోహులు చంద్రబాబు పర్యటనకు ఆటంకాలు కల్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మూడు రోజులుగా కర్నూలు జిల్లాలో చంద్రబాబుకు వస్తున్న విశేష జన స్పందనను తట్టుకోలేక వైసీపీ నాయకులు తమ పెయిడ్ ఆర్టిస్టులను రంగంలోకి దింపారు. మూడు రాజధానులు కావాలంటున్న వారు పాలనా రాజధానిగా విశాఖను అంగీకరిస్తారా? కర్నూలులో హైకోర్టు బెంచ్ ఉండాలన్నది గతంలోనే చంద్రబాబు నిర్ణయించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిఉంటే ఈపాటికి అది సాధ్యపడేది. జగన్ ముఖ్యమంత్రి కావడం వల్లే హైకోర్టు బెంచ్ ఇంతవరకు ఏర్పడలేదు. జగన్ కూలి డబ్బులకు ఆశపడి చంద్రబాబును విమర్శిస్తున్న నకిలీ ఉద్యమకారులు హైకోర్టు కోసం వైసీపీ నాయకులను ఎందుకు నిలదీయలేదు? వైసీపీ ఎంపీలు కర్నూలులో హైకోర్టు కోసం ఢిల్లీలో ఏనాడైనా ప్రయత్నాలు చేశారా? ముఖ్యమంత్రి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం మాని ప్రతిపక్ష నాయకుడిని విమర్శించడమేమేంటి? జగన్‌రెడ్డి ప్రయోజనాలు కాపాడడానికే అతని పేటీఎం బ్యాచ్ సీమలో చిల్లర రాజకీయాలు చేస్తోంది. గత మూడున్నరేళ్లుగా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పనులు పూర్తిగా నిలిచిపోయినా కుహనా మేధావులు ఏనాడూ నోరుతెరవలేదు. వైసీపీ పాలనలో సీమ జిల్లాలకు పరిశ్రమలురావు, ప్రగతి పనుల్లేవు, మెట్టరైతులకు రాయితీలు ఇవ్వరు. ఇలా అన్ని రంగాల్లో రాయలసీమను సర్వనాశనం చేస్తున్నా జగన్ వినాశకర విధానాలపై పోరాడాల్సిన సమయంలో కొంతమంది పనికిమాలిన సన్నాసులు పనిగట్టుకుని చంద్రబాబుపై దుష్ప్రచారం సాగిస్తున్నారు. ఇలాంటి వైసీపీ ప్రాయోజిత కుట్రలను సీమవాసులు భగ్నం చేయాలి. జగన్ కూలీలు రాజకీయ కుట్రలు మానుకోకుంటే గట్టిగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని కాలువ శ్రీనివాసులు హెచ్చరించారు.

# కర్నూలు ప్రజలకు చంద్రన్న భరోసా



















# జగన్ కబ్జాలో ఆక్వా రంగం

◆ జే గ్యాంగ్ రూ.5 వేల కోట్ల అక్రమ వసూళ్లు ◆ సీడ్, ఫీడ్ కంపెనీల మెడపై కత్తిపెట్టి వసూళ్లు

◆ జగన్‌రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ విధ్వంసం ◆ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు

అమరావతి, నవంబరు 18(చైతన్యరథం): రాష్ట్రంలో జగన్‌రెడ్డి, ఆయన అనుచరుల అవినీతికి అంతులేకుండ పోయిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆయన మాటలు యథాతథంగా... ఆక్వా రంగం జగన్‌రెడ్డి కబంధహస్తాలలోకి వెళ్లిపోయింది. సీడ్, ఫీడ్, ఎక్స్ పోర్టు కంపెనీల మెడపై కత్తి పెట్టి రూ.5వేల కోట్లు ఏడాదికి జే-టాక్స్ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి వంద కౌంటు రూ.270గా నిర్ణయించారు. తర్వాత వీళ్లే దాన్ని మరింత తగ్గించి రూ.210కి తీసుకొచ్చారు. అంతేకాకుండా ఎక్స్ పోర్టర్స్‌తో ప్రభుత్వం కుమ్మక్కై వంద కౌంట్ రూ.170పడిపోయేలా చేశారు. కేజీకి రూ.300 పెట్టుబడిపెట్టిన రైతు నేడు రూ.170 అమ్ముకోవాల్సిన దయనీయ స్థితికి కారణం జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తే.



### ఆక్వా క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి

రాష్ట్రంలో ఆక్వా క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి వచ్చింది. ఆక్వా రైతుల మేలు కోసం కమిటీ వేశామని చెబుతూ రైతులను నిలువునా దోచుకుంటున్నారు. సాధికార కమిటీతో రైతులకు ఏం మేలు జరిగిందో మంత్రులు చెప్పాలి? తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలతో రాష్ట్రంలో ఆక్వారంగం రూ.66 వేల కోట్ల ఎగుమతులు జరిగాయి. అంతేకాకుండా, ఆసియా ఖండంలోనే ఇండియాను, ఇండియాలో ఏపీని నెంబర్ 1గా నిలబెట్టింది.

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో ఆక్వారంగం కుదేలై పోయింది. నేడు వైసీపీ నేతల అవినీతికి, జే-టాక్సులకి ఆక్వారంగం కుదేలైపోయింది. ఆక్వా ఎక్స్ పోర్టు అసోసియేషన్ పేరుతో వైసీపీ ఎంపీతో మాట్లా డిస్తున్నారు. దీనిపై జగన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు. వైసీపీ నాయకులు, ఫీడ్, సీడ్, ఎగుమతిదారులు అందరూ బాగానే ఉన్నారు. కానీ, ఆరుగాలం కష్టించి రొయ్యలు పెంచుతున్న రైతులు నిలువునా మునిగిపోయారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఐరన్ లెగ్ లా అన్ని రంగాలను నాశనం చేశారు. జగన్‌రెడ్డికి సంబంధంలేని సినిమా రంగంలోని ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లను బెదిరించి సినిమా థియేటర్లు మూసుకునే స్థితికి తీసుకొచ్చారు. ప్రభుత్వంకు చేతనైతే వారిని ప్రోత్సహించాలి. కానీ, జగన్‌రెడ్డి డబ్బు పిచ్చితో వారిని దోచుకుని దివాలాతీయిస్తున్నారు. ఎయిడెడ్ కాలేజీలు, స్కూళ్లు ప్రతి రంగాన్ని దోచుకుంటున్నారు. రూ.10వేల కోట్ల ఎయిడెడ్ కాలేజీల ఆస్తులను కొట్టేయదానికి ప్రయత్నించాడు. లయోలా కాలేజీ ఆస్తులను, విశాఖపట్నంలో చర్చి ఆస్తులను కొట్టేయదానికి ప్రయత్నించాడు. అవినీతి ప్రధాన ఆయుధంగా చేసుకుని వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్నారు. కరోనా సమయంలో ఇబ్బందులు పడుతున్న ఆక్వా రైతులకు జగన్‌రెడ్డి ఒక్కరూపాయి మేలు చేసే ప్రయత్నం చేయలేదు. ఆక్వా రంగంపై ఆధారపడి బ్రతుకుతున్న లక్షలాదిమంది ఉపాధిపై దెబ్బకొట్టాడు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ట్రాన్స్ ఫార్మర్లు ఫ్రీగా ఇస్తే నేడు రైతుల నుంచి రూ.2 లక్షలు వసూలు చేస్తున్నారు. ఏరియేటర్లు రూ.12 వేలకు సబ్సిడీ కింద ఇచ్చి ప్రోత్సహించాం. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క శీతలగిడ్డంగి గానీ, ఒక్క సీడ్ పరిశ్రమ గానీ కట్టలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఒక్క వాగ్దానమైనా నెరవేర్చాడా జగన్‌రెడ్డి చెప్పాలి. ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ పెట్టి ఒక్క ప్రాసెసింగ్ ప్లాంటు గానీ, ఒక్క గోదాము గానీ కట్టలేదు. ఇక్కడే జగన్ రెడ్డి డొల్లతనం బయటపడుతోంది. వైసీపీ ప్రభుత్వంకు తెలిసిందల్లా ఏ రంగం బాగుంటే ఆ రంగం పీకలపై కత్తిపెట్టి జే-టాక్స్ వసూలు చేసుకోవడమే.

### ఏ వ్యాపారం బాగుంటే అక్కడ జే ట్యాక్స్

రాష్ట్రంలో ఏ వ్యాపారం బాగుంటే దానిపై పడి జే-ట్యాక్స్ వసూలుచేస్తున్నారు. విశాఖలో రూ.40వేల కోట్ల భూములు లాక్కున్నారు. ఆక్వాలో సిండికేట్‌గా ఏర్పడి రైతులకు మద్దతు ధర దక్కనీయడం లేదు. ఆక్వా ఫీడ్ ధర గతంలో కంటే 60 శాతం పెరిగింది. దీనిని భరించలేక రైతులు క్రాప్ హాలిడేలు ప్రకటిస్తున్నారు.

ఫీడ్ ప్రొడ్యూస్ చేసే వైసీపీ ఎంపీ బీద మస్తాన్ రావు మీటింగ్ పెట్టి ఎక్స్ పోర్ట్ అసోసియేషన్ తరఫున మాట్లాడుతున్నారు. మొత్తం కప్పం వసూలుచేసేది ఈ అసోసియేషనే. ఇది ఐరెన్ లెగ్ ప్రభుత్వం. అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతున్నారు. భవిష్యత్‌లో ఆక్వా సమస్యల పరిష్కారం కోసం నెల్లూరు,ప్రకాశం, కృష్ణా, బాపట్ల, చీరాలలో ఉద్యమిస్తాం. ప్రభుత్వమే రాయితీపై ఫీడ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. యూనిట్ విద్యుత్ రూ.1.50కే ఇవ్వాలి. ఇవాళ రూ.5.50వరకు వసూలు చేస్తున్నారు. ఆక్వా రంగానికి టీడీపీ అండగా ఉంటుందని బోండా ఉమామహేశ్వరరావు భరోసా ఇచ్చారు.

# నేడు టిడిపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం

- రాష్ట్రవ్యాప్తంగా 500మంది ప్రతినిధుల రాక
- కీలకాంశాలపై సమావేశంలో చర్చ
- రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమానికి శ్రీకారం

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి సమావేశం టిడిపి కేంద్రకార్యాలయంలో శనివారం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల ఇన్‌చార్జిలు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలు, భవిష్యత్ కార్యక్రమాలపై సమావేశంలో చర్చించనున్నారు. త్వరలో పార్టీ ఆధ్వర్యాన చేపట్టబోయే రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమాన్ని అధినేతప్రారంభిస్తారు. ముఖ్యంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతానికి చర్యలు, సభ్యత్వనమోదు, బాదుడే బాదుడు, ఎన్టీఆర్ స్ఫూర్తి - చంద్రన్న భరోసా,వైసిపి ప్రభుత్వ హయాంలో బిసిలకు చేసిన ద్రోహం, నిధుల దారి మళ్లింపు, ఢిల్లీ మద్యం స్కామ్‌లో జగన్‌రెడ్డి కుటుంబ ప్రమేయం, మూడుముక్కలాటతో ప్రాంతీయ, కులచిచ్చు, స్థానిక సంస్థల నిధుల దారి మళ్లింపు, ప్రశ్నించే గళాలపై జగన్‌రెడ్డి సర్కారు మోపుతున్న అక్రమకేసులు-న్యాయపోరాటం, వైసిపి పాలనలో ల్యాండ్, శ్యాండ్, వైన్,మైన్‌కుంభకోణాలు సాగుతున్న తీరు, పరిమితికిమించిన అప్పులు-మౌలిక రంగాల విధ్వంసం తదితర అంశాలపై చర్చిస్తారు. ప్రతినిధుల నమోదుఅనంతరం ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.సాయంత్రం అధినేత కీలకోపన్యాసంతో సమావేశం ముగుస్తుంది.



# జగన్ పాలనలో విద్యుత్ రంగం కుదేలు

- కృష్ణపట్నం విద్యుత్ పోర్టును అమ్మేయనున్నారు
- విద్యుత్ మీటర్ల బాధ్యత ప్రైవేటువారికి అప్పగించే కుట్ర
- టీడీపీ హయాంలో అక్వా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ ఉచితం
- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి

అమరావతి, నవంబరు 18(చైతన్యరథం): జగన్ ప్రభుత్వం విద్యుత్‌రంగాన్ని కుదేలు చేసిందని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... విద్యుత్‌రంగం సంక్షోభంలో కూరుకుపోయింది. ముఖ్యమంత్రి జగన్ చెప్పిన మాటలకు, చేస్తున్న పనులకు పొంతన లేదు. ఎన్నికలకు ముందు విద్యుత్‌చార్జీలు పెంచను, విద్యుత్ రంగాన్ని మెరుగు పరుస్తానని చెప్పి రొంబా మోసంచేశారు. చంద్రబాబు ముందుచూపుతో యూనిట్ ధర 5 రూపాయలు చొప్పు కొనుగోలు కోసం అగ్రిమెంట్ చేసుకున్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి ఇందులో ఏదో పెద్ద స్కామ్ జరిగినట్లు విమర్శిస్తూ హంగామా చేశారు. ప్రస్తుతం యూనిట్‌ను రూ.20 చొప్పున కొనే పరిస్థితులను తీసుకొచ్చారు. ఆయన పాలనలోని అసమర్థతకు ఇది అద్దంపడుతోంది. సులభతరంగా వున్న విద్యుత్ ఒప్పందాన్ని రద్దుచేసి కష్టతరం చేశారు. దీన్ని జెన్ కో, విద్యుత్‌శాఖ అధికారులు కూడా విమర్శిస్తున్నారు. చేతకానితనంతో విద్యుత్ రంగాన్ని దారుణంగా నాశనం చేశారు. ఉద్యోగులను, వినియోగదారులను మోసం చేయడంలో జగన్మోహన్‌రెడ్డి దిట్ట.

## కృష్ణపట్నం విద్యుత్ పోర్టును అమ్మేయనున్నారు

కృష్ణపట్నం విద్యుత్ పోర్టు నిర్మాణం పూర్తయింది. ఇందులో విద్యుత్ ఉత్పత్తిచేసుకుంటే రూ.3.80 పడుతుంది. ఇందుకు డిస్కమ్‌లు కొంత పెట్టుబడి పెడితే సరిపోతుంది. ప్రభుత్వం అలా చేయకుండా ఈ పోర్టును ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతోంది. కృష్ణ పట్నం విద్యుత్ పోర్టు సూపర్ క్రిటికల్ విద్యుత్ కేంద్రం. ఇది భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడే అవకాశాలున్నాయి. విద్యుత్ యూనిట్‌కు రూ.20 పెట్టినా దొరకని పరిస్థితులు నేడు నెలకొన్నాయి.

కృష్ణపట్నం విద్యుత్ పోర్టు సూపర్ క్రిటికల్ విద్యుత్ కేంద్రాన్ని 20 సంవత్సరాలకు ప్రైవేటు వాళ్లకు ఇవ్వాలని చూస్తున్నారు. పరోక్షంగా ప్రైవేటువారికి అమ్మేయాలని చూస్తున్నారు. గతంలో గంగవరం పోర్టును కూడా అలాగే అమ్మేశారు. ఇప్పుడు కృష్ణపట్నం సూపర్ క్రిటికల్ విద్యుత్ కేంద్రంను కూడా అమ్మేయాలని చేస్తున్నారు. బొగ్గు కొని విద్యుత్ తయారు చేసుకునే సదుపాయం ఉన్నప్పుడు వారికి ఇవ్వాల్సిన అవసరమేమొచ్చింది? జగన్‌రెడ్డి చేష్టలతో విద్యుత్ రంగాన్ని అతలాకుతలం చేశారు. పీపీఏలను రద్దు చేసి నాశనానికి పునాది వేశాడు.



## విద్యుత్ మీటర్ల బాధ్యత ప్రైవేటు వారికి అప్పగించే కుట్ర

జెన్–కోను, డిస్కంలను, వినియోగదారులను, ఉద్యోగులను ఎవరినీ వదలిపెట్టడం లేదు. మోటార్లకు మీటర్లు పెట్టి వాటిని ప్రైవేటు వారికి అప్పజెప్పాలని జగన్ రెడ్డి కుట్ర పన్నాడు. ఇది అత్యంత దుర్మార్గం. ఇది రైతుల మెడకు ఉరితాళ్లు వేయడమే. రాజశేఖర్ రెడ్డి హయాంలో కంటే కూడా టీడీపీ హయాంలోనే ఉచిత విద్యుత్‌ను బ్రహ్మాండంగా ఇచ్చాం. కేంద్రం పెట్టిన షరతులకు తలొగ్గి వారు ఇచ్చే అప్పు కోసం కేంద్ర సంస్కరణల్లో భాగంగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు బిగిస్తున్నారు. ఇంత కుంభ మార్పిడి దేనికో చెప్పాలి. వందశాతం మీటర్లు పెడితే రైతులపై నిండా భారం పడుతుంది. గతంలో ఉచితంగా బోర్లు వేయిస్తామని చెప్పి రైతులను మోసం చేశారు. రైతులను నట్టేట ముంచుతున్నారు. టీడీపీ హయాంలో గృహ వినియోగదారులకు ఐదు సంవత్సరాల్లో ఒక్క సారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు. పారిశ్రామిక రంగానికి కూడా సక్రమంగా విద్యుత్‌ను అందించి ఆదుకున్నాం. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు జెన్ కో, డిస్కమ్ ఉద్యోగ స్థులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి ఇంతవరకు చేయలేదు. మూడున్నర సంవత్సరాలు దాటినా దాని ఊసే లేదు. తెలుగుదేశం హయాంలో డిస్కమ్, జెన్కోలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేశాం. నేడు ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేదు. ఉద్యోగస్థులు రోడ్డున పడే స్థితిని తీసుకొచ్చారు. వారికి టీఏలు, డీఏలు రావడంలేదు. పీఆర్సీ ఇవ్వడం లేదు. కనీసం జీతాలైనా సరైన సమయంలో చెల్లిస్తారా అంటే అదీ లేదు. క్యాజువల్ లేబర్లకు 15, 16వ తేదీల్లో జీతాలిస్తున్నారు. ఉద్యోగస్థులు ప్రభుత్వాన్ని నమ్మడంలేదు. జెన్కోను, విద్యుత్ పంపిణీ సంస్థలను, ఉద్యోగస్థులను, వినియోగదారులను ముంచారు. విద్యుత్‌లో ఏం సంస్కరణలు చేశారో ప్రభుత్వం చెప్పాలి. విద్యుత్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగస్థులు జాగ్రత్తపడాలి. రూపాయికో, అర్థరూపాయికో విద్యుత్ సంస్థలను తెగనమ్మి ఉద్యోగస్థులను రోడ్డున పడేస్తారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి ముడుపులు తీసుకుని రాష్ట్రంలోని విద్యుత్ ప్లాంట్లను ప్రైవేటు వారికి అప్పచెబుతున్నాడు. నేడు రాష్ట్రంలో ఎక్కడా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరగటం లేదు. కమీషన్ల కోసం విద్యుత్ పరికరాలు రెండింతలు, మూడింతల రేట్లు పెట్టి కొంటున్నారు. ఎస్సీ, ఎస్టీలకు, రైతులకు సబ్సిడీలు అరకొరగా మాత్రమే ఇస్తున్నారు. మూడున్నరేళ్లలో ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి విద్యుత్ వినియోగదారులపై భరించలేని భారాన్ని మోపారు.

## టీడీపీ హయాంలో అక్వా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ ఉచితం

టీడీపీ హయాంలో ఆక్వా రైతులకు ఫ్రీగా ఇచ్చిన ట్రాన్స్ ఫార్మర్లకు నేడు రూ.2 లక్షల వసూలు చేయడం అన్యాయం. చంద్రబాబు ఆక్వా రంగానికి విద్యుత్ యూనిట్ 2 రూపాయలకే ఇచ్చేవారు. ఎస్సీ,ఎస్టీలకు సబ్సిడీ తొలగించారు. ఆక్వా రంగ రైతులను దెబ్బ తీయాలనేదే వైసీపీ ప్రభుత్వ ఉద్దేశం. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయాల్సిందిపోయి అణగదొక్కుతున్నారు. ఆర్థికంగాఎవరూ బలపడకూడదన్నదే వైసీపీ నాయకుల ఉద్దేశం. రియల్ ఎస్టేట్, సినిమా పరిశ్రమ కూడా కుదేలైంది. ఇసుక దొరక్క, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్టర్లు అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రంగంలో ప్రతి వ్యక్తిని ఆర్థికంగా ఎదగనివ్వకుండా దెబ్బకొడుతున్నారు.

వంద రూపాయలు కట్టాల్సిన విద్యుత్ బిల్లు రూ.400 కట్టాల్సి వస్తోంది. సంక్షేమ పథకాల పేరుతో ఇస్తున్న డబ్బులను ఈ విధంగా జనాల నుంచి లాగేస్తున్నారు. ఏమీ చేయలేనప్పుడు రాజీనామా చేసి వెళ్లాలని గతంలో చంద్రబాబును అన్నారు.ఇలా అయి తే జగన్ ఎన్నిసార్లు రాజీనామా చేయాల్సివస్తుందో తెలియదు. జగన్ చాలా అంశాల్లో విఫలమయ్యారు. విద్యుత్ సంస్కరణల విషయంలో ఘోరంగా విఫలమయ్యారు. 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచాల్సిరావడం వల్ల విద్యుత్ శాఖామంత్రి రాజీనామా చేయాలి. విద్యుత్ ధరలు పదిరెట్లు పెరిగినా ఆశ్చర్యపోనవసరం లేదు. జగన్‌రెడ్డిని పదవి నుంచి దించకపోతే రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందని జీవీ రెడ్డి హెచ్చరించారు.

## టిడిపి అధికారంలోకి వచ్చాక

# స్వామినాథన్ సిఫారసుల అమలు!

- శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు
- టిడిపి ఆధ్వర్యాన మండపేటలో రైతు పోరుబాట
- ధాన్యానికి రూ.2500 మద్దతు ధర ఇవ్వాలి
- ముక్తకంఠంతో డిమాండ్ చేసిన తెలుగు రైతు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - మండపేట)

పండించిన ధాన్యం కొనే నాధుడు లేక... ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ములు నెలల తంబడా చెల్లించక.. ఇబ్బంది పెడుతుండటంతో గుండె మండిన గోదావరి జిల్లాల రైతు రోడ్డెక్కాడు. సబ్సిడీలు ఎత్తివేసి, క్రాప్ ఇన్సూరెన్సుకు మంగళం పాడి వేధిస్తున్నప్రభుత్వ తీరుపైరైతన్న భగ్గుమన్నాడు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట కేంద్రంగా శుక్రవారం నాడు తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో రైతులు పోరుబాటపట్టారు. తొలుత మండపేటలో బాబు అండ్ బాబు కన్వెన్షన్‌సెంటరులో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగినసభలో ఉభయగోదావరి జిల్లాల టిడిపి నాయకులు రైతు సమస్యల పరిష్కారంలో వైసీపీ ప్రభుత్వ ఉదాశీనతపై మండిపడ్డారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ స్వామినాధన్ కమిటీ సిఫారసుల అమలుతోనే రైతుకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు. రైతుకు కావలసింది మద్దతుధర కాదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని ఆయన స్పష్టం చేశారు. గతంలో టిడిపి పాలనలో రైతుకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు రాయితీలు మొదలుకుని వ్యవసాయ పరికరాల కొనుగోలుపై ఇన్‌పుట్ సబ్సిడీలు మొదలుకుని అనేక సాంకేతిక సేవలు అందించామని గుర్తుచేశారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవసాయరంగాన్ని పూర్తిగా కుదేలుచేశాడని ఆయన మండిపడ్డారు. దేశ ఆర్థిక రంగానికి గ్రామాలు పట్టుగొమ్మలైతే, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మూలబిందువు వ్యవసాయమేనని, అటువంటి వ్యవసాయంసంక్షోభంలో పడితేఇకదేశం ఏంబాగుపడుతుందని యనమల ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు నెపంతో జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సొంతఖజానా నింపుకుంటున్నాడని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే 8.5లక్షల కోట్ల రూపాయల మేర జగన్ ప్రభుత్వ అప్పులు చేసిందని, ఈ ప్రభుత్వం గద్దె దిగే నాటికి ఈ అప్పులు పది లక్షల కోట్లకుచేరడం ఖాయమని ఆయనచెప్పారు. ఈ అప్పులపైనే ఏటా లక్షకోట్ల రూపాయల మేర వడ్డీలు చెల్లించవలసి వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రూ.85వేల కోట్ల ప్రజాధనం ఎక్కడికి పోయిందో తెలియని పరిస్థితి నెలకొందని యనమల ఆరోపించారు.ఈధనం ఇడుపులపాయ ఎస్టేటుకు పోయిందా? తాడేపల్లి ప్యాలెస్‌కు పోయిందా? అని నిలదీశారు. గతేడాది నాటికే రూ.45వేల కోట్లు ఏమయ్యాయో తెలియడం లేదని కాగ్ అక్షింతలు వేసిన విషయాన్ని యనమల గుర్తుచేశారు.వైసీపీ పాలనలో తెచ్చిన అప్పులు, వాటి వినియోగంపై శ్వేతపత్రం విడుదల చేసి, చర్చకు సిద్ధమా అని ఆర్థికమంత్రి బుగ్గనకు యనమల సవాల్ చేశారు.

### ధాన్యం కొనుగోళ్లలో ఆంక్షలు సడలించాలి: ప్రత్తిపాటి

టిడిపి జోన్-2 సమన్వయకర్త,మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యానికి రూ.2500 మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్ళపై ఆంక్షలు సడలించాలని ఆయన చెప్పారు.ప్రభుత్వం రూ.1980మద్దతు ధర ఇస్తే తేమ శాతం, మట్టిశాతం అని తిరస్కరించి వేధించడాన్ని ఆయన తప్పుబట్టారు.

బహిరంగ మార్కెట్లో రూ.1600కు కూడా ధాన్యం కొనడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాలంటీర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్ళ పర్యవేక్షణ చేస్తుంటే కేవలం వైసీపీ వారికే మేలు జరుగుతోందని అన్నారు. రైతుభరోసా కేంద్రాలు వైసీపీ భరోసా కేంద్రాలుగా మారాయని మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పితాని సత్యనారాయణ,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి సూర్యారావు, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణమూర్తి, చిక్కాల రామచంద్రరావు, పీతల సుజాత, ఎమ్మెల్యేలు వేగుళ్ళ జోగేశ్వరరావు, మంతెన రామరాజు, మాజీ ఎమ్మెల్సీలు వివివి చౌదరి, రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, చింతమనేని ప్రభాకర్, దాట్ల బుచ్చిబాబు, బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎస్వీఎస్ఎన్ వర్మ, వనమాడి కొండబాబు, పిల్లి అనంతలక్ష్మి, జిల్లా టిడిపి అధ్యక్షులు రెడ్డి అనంతకుమారి(అంబేద్కర్ కోనసీమ), కెఎస్ జవహర్ (తూర్పుగోదావరి), తోట సీతారామలక్ష్మి (పశ్చిమ గోదావరి), గన్ని వీరాంజనేయులు(ఏలూరు), తాడేపల్లి గూడెం టిడిపి ఇంఛార్జి వలవల బాబ్జీ, జిల్లా రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్(అంబేద్కర్ కోనసీమ), పాతూరి రాంప్రసాద్ చౌదరి, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్లు రుద్రరాజు వెంకటరామరాజు,నల్లమిల్లి వీర్రెడ్డి, మండపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, టిడిపి నాయకులు కుందుల వీర వెంకట సత్యనారాయణ, డొక్కా నాథబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి,గుత్తుల సాయి, కుడుపూడి సత్తిబాబు, మందాల గంగ సూర్యనారాయణ, కసుకుర్తి త్రినాధస్వామి, అనపర్తి వెంకట నారాయణ, సాధనాల శ్రీనివాసరావు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు తదితరులు రైతుల ఆందోళనలో పాలు పంచుకున్నారు. సభానంతరం మండపేట రహదారిపై ధాన్యం బస్తాలు, వరి దుబ్బులు చేతబూని రైతులతో కలిసి టిడిపి నాయకులు రాస్తారోకో చేశారు.



# ప్రజాస్పందన చూశాకైనా వైసిపి నేతలు కళ్ళు తెరవండి

- చంద్రబాబు కర్నూలు పర్యటనకు అపూర్వ స్పందన
- బాబు వ్యాఖ్యలను వక్రీకరిస్తున్న వైకాపా
- శేషగిరిరావుపై హత్యాయత్నం కేసులో నిష్పక్షపాతంగా విచారణ జరపండి
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ డిమాండ్



**రాజమహేంద్రవరం (చైతన్యరథం) నవంబర్ 18:** రాయలసీమ జిల్లాలు తన ఇలాకా అని చెప్పుకునే సిఎం జగన్మోహనరెడ్డికి కళ్ళు తెరిపించేలా తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కర్నూలు పర్యటనకు అపూర్వ ప్రజా స్పందన లభించిందని గుడా మాజీ చైర్మన్, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. శుక్రవారం రాజమండ్రి లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ స్థాపించిన సమయంలో అన్న నందమూరి తారక రామారావు చైతన్యరథంపై చేసిన పర్యటనకు ఏ విధం గా ప్రజాస్పందన వచ్చిందో అదేరీతిలో ఇప్పుడు కర్నూ ల్లో చంద్రబాబుకు వచ్చిందని గన్ని అన్నారు. కర్నూలు జిల్లాలో చంద్రబాబు పర్యటనకు వచ్చిన స్పందన చూశాకైనా వైసీపీ పాలకులు కళ్ళు తెరవాలని కోరా రు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాస్పందన చూసి జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని గన్ని మండిపడ్డారు. గతంలో తెలుగు దేశంపార్టీ అధికారంలోఉండగా జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర మంతా పాదయాత్ర చేశారని, ఆ సమయంలో ఎక్కడా చిన్న సంఘటన కూడా జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను తెదేపా ప్రభుత్వం కల్పించిందన్నారు. రాబో యే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీచేసి ఎన్నికలు జరగకుండా చూస్తారని చంద్రబా బు చెబితే దానిని మరొకలాగా విషప్రచారం చేశారని గని పేర్కొన్నారు.

## ప్రశ్నించినవారిపై కేసులు బనాయింపు

వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, అసమర్ధ తను ప్రశ్నించినవారిపై అన్యాయంగా కేసులు నమో దు చేయించడం, సిబిఐ దాడులు చేయించడం, రక రకాలుగా బెదిరించడం చేస్తున్నారని గన్ని కృష్ణ పేర్కొ న్నారు. చివరికి ఈనాడు పత్రికాధిపతి రామోజీరావుకు చెందిన మార్గదర్శి గ్రూప్‌పై దాడులు చేయించారని, అయినా ఎటువంటి పొరపాట్లు అక్కడ జరగలేదని తెలిసినా అక్రమ కేసులు బనాయించే ప్రయత్నం చేస్తు న్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థతను ఎండ గడుతున్న టీవీ5 మూర్తిపై అక్ర మంగా కేసులు బనాయించారని ధ్వజమెత్తారు. ఈ కేసులు న్యాయస్థా నంలో నిలబడవని తెలిసినా తాత్కా లికంగా బెదిరించ డం కోసం వైసీపీ నాయకులు చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గోదావరి జిల్లాల్లోనూ శాంతిభద్రతలు కరువు

శాంతిభద్రతలకు మారుపేరుగా ఉండే తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాలో వైసిపి అధికారంలో కి వచ్చాక నేరాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నా యన్నారు. తుని పట్టణంలో వైసిపీ అధికారంలోకి వచ్చాక ఆంధ్రజ్యోతి విలేకరిని దారుణంగా హత్య చేశారని గుర్తుచేశారు. ఇప్పుడు తాజాగా తుని పట్ట ణంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు, వివా దరహితుడైన శేషగిరిరావుపై ఆయన ఇంటిలో పట్టప గలు హత్యాయత్నం జరిగిందని అన్నారు. ఈ సంఘ టనపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నిష్పక్షపా తంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షిం చాలని గన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశం లో తెలుగుదేశంపార్టీ నాయకులు జక్కంపూడి అర్జున్, కె.వి.శ్రీనివాస్, వానపల్లి శ్రీనివాసరావు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబు హయాంలో అభివృద్ధి జరిగితే

# జగన్ పాలనలో అవినీతి జరుగుతోంది

**డాక్టర్ కోడెల శివరామ్**



**సత్తెనపల్లి, నవంబరు 18(చైతన్యరథం):** చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మాత్రమే జరిగేదని, నేడు జగన్‌రెడ్డి పాలన లో రాష్ట్రంలో అవినీతి మాత్రమే జరుగుతోందని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నాయకులు, యువ నేత డాక్టర్ కోడెల శివరాం చెప్పారు. ఒక్క ఛాన్స్ ఇవ్వండి ఆంధ్ర రాష్ట్రాన్ని మార్చి చూపిస్తానని కల్లబొ ల్లి మాటలు చెప్పి జగన్‌రెడ్డి ప్రజలను మోసం చేశా డని మండిపడ్డారు. జగన్‌రెడ్డి నిన్ను నమ్మం అన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం కట్టావారిపాలెంలో శు క్రవారం అట్టహాసంగా జరిగిన బాదుడేబాదుడు కార్య క్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ కోడెల శివరాంకు గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున మంగళ హారతుల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ రాం మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని మార్చే స్తానని చెప్పిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశా డని మండిపడ్డారు. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేకపరిపాలనను ప్రజలంతాగమనిస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో ఓటుఅనే ఆయుధంతో జగన్‌రెడ్డి ప్రభుత్వా న్ని గద్దెదింపుతారన్నారు. చంద్రబాబునాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని శివరాం చెప్పారు.

అనంతరం గ్రామంలోని ప్రతిఇంటింటికి తిరుగు తూ ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లనువారికి వివరిస్తూకొవ్వొత్తులు,కాగడాలతో గ్రామం లో నిరసన ప్రదర్శనచేశారు. తెలుగుదేశంపార్టీ సత్తెన పల్లిరూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు తెలు గు మహిళ, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకాయతిప్పలో మాట మంతి



**మచిలీపట్నం, నవంబరు 18(చైతన్యరథం):** మచిలీ పట్నం లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని అవనిగడ్డ శాసనసభ నియోజకవర్గం కోడూరు మండలం పాలకా యతిప్ప గ్రామంలో శుక్రవారం "మాట మంతి" కార్య క్రమం నిర్వహించారు. తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కల్యాణి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేకత విధా నాల గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఎన్ని కలు ఎప్పుడు వచ్చినా మండలి బుద్ద ప్రసాద్‌ను గెలిపిం చుకుని చంద్రబాబును ముఖ్యమంత్రి చేస్తామని ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర,మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, పార్లమెంట్ అధికార ప్రతినిధి వడ్డిల్లి లక్ష్మీ,గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు మేడిపల్లి రమ, ఉంగుటూరు మండల అధ్య క్షురాలు మండవ రమ్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణం

తెలంగాణ తెలుగు దేశం పార్టీ

## త్వరలో తెలంగాణావ్యాప్తంగా
# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

- యుద్ధ ప్రాతిపదికన సంస్థాగత నిర్మాణం, ఖాళీల భర్తీ
- ఖమ్మంలో త్వరలోనే పెద్దఎత్తున బహిరంగ సభ
- 21నుంచి పార్లమెంటు వారీగా ముఖ్యనాయకుల సమావేశాలు
- టి.టిడిపి సమన్వయ కమిటీ సమావేశం నిర్ణయాలు

హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 18: తెలంగాణాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణా టిడిపి సమన్వయ కమిటీ సమావేశం నిర్ణయించింది. తెలంగాణా తెలుగుదేశం సమన్వయ కమిటీ సమావేశం టి.టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన శుక్రవారం ఎన్టీఆర్ భవన్‌లో జరిగింది. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని నిర్ణయించారు. డిసెంబర్ మొదటివారంలో రాష్ట్ర పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించారు. వరంగల్, మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గపార్టీ అధ్యక్షుల నియామకాన్ని వెంటనే చేపట్టాలని నిర్ణయించారు. అసెంబ్లీ నియోజకవర్గపార్టీ ఇన్‌చార్జి ఖాళీలను కూడా భర్తీ చేయాలని నిర్ణయించారు.నాయకులు, కార్యకర్తలకు శిక్షణ నిర్వహించనున్నారు. 21న వరంగల్ పార్లమెంటు, 22న మల్కాజ్ గిరి, 23న చేవేళ్ల, 26న ఖమ్మం, 28న మహబూబ్ నగర్ పార్లమెంటు ముఖ్యనాయకుల సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆ సమావేశాల్లో ప్రజాసమస్యలపై ఆందోళనా కార్యక్ర మాలు, ఖమ్మంలో బహిరంగ సభ, శిక్షణాతరగతుల అంశంపై చర్చించాలని నిర్ణయించారు.వివిధవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీలో తీవ్ర జాప్యం, ధరణి లోపాలు,పోడు రైతులకష్టాలు, భూములు వివాదాస్పదం చేయడం, నిరుద్యోగ సమస్య, రూ.3,500 కోట్ల ఫీజు బకాయిలు, నిరుద్యోగ భృతిహామీ నెరవేర్చకపోవడం తదితర సమస్యలపై పెద్దఎత్తున ప్రజాందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అరవిందకుమార్ గౌడ్, తెలంగాణా వ్యవహారాల సమన్వయకర్త కంభంపాటి రామ్మోహన్‌రావు, జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి పాల్గొన్నారు.



## టిడిపిలో చేరికలు

సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి వల్లారపు శ్రీనివాస్ నేతృత్వం లో వందమందికి పైగా టిఆర్ఎస్ కార్య కర్తలు శుక్రవారం జ్ఞానేశ్వర్ సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు మెంగని అశోక్ ముదిరాజ్, జె.టిల్లు, శ్రీనివాస్, నగేష్, విజయ్, చిరంజీవిరాజు, వెంకటస్వామి, చంద్రమోహన్, మురళి తదితరులు పార్టీలో చేరారు.



## జ్ఞానేశ్వర్‌ను టిఎన్‌టియుసికు ఘన సత్కారం

నూతనంగాఎన్నికైన కాసాని జ్ఞానేశ్వర్‌ను టిఎన్ టియుసి ఆధ్వర్యంలో కార్మిక సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ టిడిపి కార్మికులపార్టీ, కార్మికుల సంక్షేమమే పరమావధిగా గత 40ఏళ్లుగా టిడిపి పనిచేస్తోంది. పేదవాడి గుడిసె,రైతన్న నాగలి,కార్మికుల చక్రంతో తెలుగు దేశం జెండాను ఎన్టీఆర్ రూపొందించారు. టిడిపి హయాంలో 30వేలఉద్యోగాలను సింగరేణిలో పారదర్శకంగా భర్తీచేశామని తెలిపారు.కేంద్రం నుంచి 116కోట్లు తీసుకొచ్చి, 663కోట్ల రుణం మాఫీచేయించి సింగరేణిని లాభాలబాటలోకి తెచ్చిన ఘనత చంద్రబాబునాయుడుదే. సింగరేణి లాభాల్లో వాటా 10శాతం కార్మికులకు ఇచ్చే ఆనవాయితీని ప్రారంభించింది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు.

అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ఆపద్బంధు పథకాన్ని తెచ్చామని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు. కార్మిక సంక్షేమ మండలిని ఏర్పాటు చేసింది కూడా తెలుగుదేశం పార్టీయేనని,గత ఎనిమిదేళ్లుగా కార్మికసంక్షేమాన్ని ప్రభుత్వంనిర్లక్ష్యంచేయడం శోచనీయమన్నారు. 3 కొత్త కార్మికచట్టాలకు వ్యతిరేకంగా టిఎన్ టియుసి చేపట్టిన పోరాటాన్ని అభినందించారు.రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, కార్మిక సమస్యల పరిష్కారం కోసంపోరాటాలు, ఆందోళనల్లో టిఎన్ టియుసి ముందుండటాన్ని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా కార్మిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని, తెలుగుదేశంపార్టీ తరఫున సంపూర్ణ సహాయ, సహకారాలు అందజేస్తామని కాసాని పేర్కొన్నారు. తానుకూడా కార్మిక యూనియన్‌లో పని చేశానని తెలిపారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో టిఎన్‌టియుసి ఒంటరిగా పోటీ చేయాలని అన్నారు. ఎన్టీఆర్,చంద్రబాబు కార్మికుల సంక్షేమం కోసం అమలుచేసిన కార్యక్రమాలను వివరించాలన్నారు.

సింగరేణిలో పర్యటించాల్సిందిగా జ్ఞానేశ్వర్‌ను టిఎన్‌టియుసి నాయకులు కోరారు. ఈ సమావేశంలో టిఎన్ టియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎంకె బోస్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు ఎబిఆర్ మోహన్‌రావు, బిఆర్ సుబ్రహ్మణ్యంరావు,ప్రధాన కార్యదర్శులు వివి రత్నాకర్‌రావు, కంది చంద్రయ్య, ప్రసాద్, జనార్దన్, రవీంద్రరాజు, వేణుగోపాల్‌రెడ్డి, నిషార్ అహమ్మద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మినిస్టర్ల క్వార్టర్ల ముట్టడి

- వేలకోట్ల ఫీజులు పెండింగ్ పెట్టడం విద్యార్థి ద్రోహం
- రూ 3,500కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి




హైదరాబాద్ (చైతన్యరథం), నవంబర్ 18: విద్యార్థుల ఫీజు రీఎంబర్స్ మెంట్ బకాయిలు రూ. 3,500కోట్లు తక్షణమే విడుదల చేయాలంటూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్లను ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెండింగ్ ఫీజులు వెంటనే విడుదల చేయాలి, ప్రతిఏటా ఫీజులు సకాలంలో చెల్లించాలి, విద్యార్థి వ్యతిరేక చర్యలకు స్వస్తి చెప్పాలనే నినాదాలతో మినిస్టర్స్ క్వార్టర్స్ మార్మోగాయి. ఆందోళన చేస్తున్న టిఎన్ ఎస్ ఎఫ్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసి, వాహనాల్లోకి ఎక్కించి బలవంతంగా ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టిఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ ధనిక రాష్ట్రం తెలంగాణను అప్పుల్లో ముంచి విద్యార్థులకివ్వాల్సిన ఫీజులు కూడా ఇవ్వలేని దుస్థితికి దిగజార్చారని మండిపడ్డారు. వేలకోట్ల ఫీజులు పెండింగ్ పెట్టడం విద్యార్థి ద్రోహంగా పేర్కొన్నారు. విద్యార్థుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ రాష్ట్రంలో విద్యార్థులను క్షోభపెట్టడం దగాకోరు విధానాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన పోలీస్ స్టేషన్ సందర్శించి టిఎన్ ఎస్ ఎఫ్ నాయకులను పరామర్శించి, వారికి సంఘీభావం ప్రకటించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాట్రగడ్డ ప్రసూన ధ్వజమెత్తారు. ఈ ఆందోళన కార్యక్రమంలో కిశోర్ రెడ్డి, సాయి రామ్, మహేశ్, మహిపాల్ రెడ్డి, మహ్మద్ షకూర్, రమేశ్ నాయక్, శివానంద్ పాల్గొన్నారు.





### యుగపురుషుడి శతజయంతి ఉత్సవాల కోసం

# ఫిలడల్ఫియా ఎన్ఆర్ఐ టిడిపి సన్నాహక సమావేశం

**వేడుకల నిర్వహణపై జూమ్ మీటింగ్**

ఫిలడల్ఫియా (యుఎస్ఎ): యుగపురుషుడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు ఏడాదంతా జరపాలన్న తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను మేరకు ఫిలడెల్ఫియా ఎన్నారై టీడీపీ టీమ్ గురువారం జూమ్ మీటింగ్ నిర్వహించి తమ నగరంలో త్వరలో నిర్వహించే ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల వేడుక కార్యాచరణపై చర్చించారు. తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు తమ నగరంలో జరపాలని నిర్ణయించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని, ఈ వేడుకకు కుల, మత, ప్రాంత, రాజకీయ పార్టీలకు అతీతంగా తెలుగువారంతా హాజరై విజయవంతం చేయాలని టీమ్ సభ్యులు విజ్ఞప్తిచేశారు. పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధమైన తరువాత తేదీ,వేడుక నిర్వహణ ప్రాంగణం, సమయం, ముఖ్య అతిథుల వివరాలు, ఉత్సవాల్లో ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు తదితర సమాచారాన్ని త్వరలో వెల్లడిస్తామని ఫిలడెల్ఫియా టీమ్ పేర్కొంది. ఈ జూమ్ మీటింగ్ లో ఎన్నారై టీడీపీ టీమ్ సభ్యులు రవి పొట్లూరి, రవి మందలపు, సునీల్ కోగంటి, సాంబయ్య కోటపాటి, రవి చిక్కాల, కిరణ్ కొత్తపల్లి, రమణ కుమార్, విశ్వనాథ్ కోగంటి, రవి తేజ ముత్తు తదితరులు పాల్గొన్నారు.




### ఎన్ఆర్ఐ టిడిపి నెదర్లాండ్స్ కమిటీ

## నియామకం

అమరావతి(చైతన్యరథం), నవంబర్ 18: తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఐ టిడిపి నెదర్లాండ్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీని నియమిస్తున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. నెదర్లాండ్స్ కమిటీ అధ్యక్షుడిగా వివేక్ కరియావుల, ప్రధాన కార్యదర్శిగా వెంకట్ కోకా, ట్రెజరర్‌గా తేజ గోళ్ల, రీజనల్ కౌన్సిల్ రిప్రజెంటేటివ్‌గా శ్యామ్ పంపన, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మధుకర్‌రెడ్డి బందర్లను నియమించారు. నూతన కమిటీ నెదర్లాండ్స్‌లో సభ్యత్వాన్ని త్వరగా పూర్తిచేసి, పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం అందించాల్సిందిగా అచ్చెన్నాయుడు విజ్ఞప్తిచేశారు.




# పెండింగ్ కేసుల పరిష్కారంపై సీజేఐ చంద్రచూడ్ దృష్టి



న్యూఢిల్లీ, నవంబరు 18: భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడం కోసం కృషి చేస్తున్నారు. సుప్రీంకోర్టులోని 13ధర్మాసనాలు ప్రతిరోజూ 10 వైవాహిక సంబంధ వివాదాలపై నా, 10 బెయిలు పిటిషన్లపైనా విచారణ జరపాలని ఆదేశించారు. దీనికి సంబంధించి శుక్రవారం జరిగిన ఫుల్‌కోర్ట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తులందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ధర్మాసనం ప్రతిరోజూ కుటుంబ వివాదాలకు సంబం ధించిన 10 ట్రాన్స్‌ఫర్ పిటిషన్లను, 10 బెయిలు పిటిషన్లను విచారణకు చేపట్టాలని నిర్ణయించినట్లు జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. బెయిలు పిటిషన్లు వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించినవైనం దునవాటికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.

వైవాహిక వివాదాలకు సంబంధించిన కేసుల్లో పార్టీలు తమకు నచ్చిన చోటుకు విచారణను బదిలీ చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఇటువంటి పిటిషన్లు సుమారు 3,000 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతిధర్మాసనం రోజుకు 10 ట్రాన్స్ ఫర్ కేసులను చేపడితే, సుప్రీంకోర్టులోని మొత్తం 13ధర్మాసనాలు రోజుకు 130 కేసులు, వారానికి 650కేసులు పరిష్కరిస్తాయని వివరించారు. ఐదు వారాలు ముగిసే సరికి, శీతాకాలం సెలవులకు ముందు, అన్ని ట్రాన్స్‌ఫర్ పిటిషన్లపై విచారణ పూర్తవుతుందని చెప్పారు. ప్రతి ధర్మాసనం రోజుకు 20 కేసులపై విచారణ జరిపిన తర్వాత ఇతర రెగ్యులర్ కేసులను చేపడుతుందని తెలిపారు. న్యాయమూర్తులపై భారాన్ని తగ్గించాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.



## పార్టీ అధ్యక్ష పదవికి ఫరూక్ అబ్దుల్లా రాజీనామా

### వయసు, అనారోగ్య సమస్యలే కారణం

శ్రీనగర్, నవంబరు 18: జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ(ఎన్సీపీ)అధ్యక్ష పదకి శుక్రవారం రాజీనామా చేశారు. శ్రీనగర్‌లోపార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈవిషయాన్ని తెలిపారు. వయసు పెరుగుతోందని,అనారోగ్య సమస్యలు ఉన్నాయని,పార్టీని నడిపించే శక్తి ప్రస్తుతం తన శరీరానికి లేదని చెప్పారు. ఎన్సీపీ నూతన అధ్యక్షుడుగా ఫరూక్ అబ్దుల్లా కుమారుడు, మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా బాధ్యతలను చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం పార్టీ వైస్ ప్రెసిడెంట్‌గా ఒమర్ అబ్దుల్లా వ్యవహరిస్తున్నారు. డిసెంబరు 5న కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది.అప్పటివరకు ఫరూక్ అబ్దుల్లానే పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరి స్తారు. పార్టీని బలోపేతం చేసేందుకు నేతలందరూ కష్టపడాలని ఫరూక్‌అబ్దుల్లా కోరారు. స్థానికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని,పార్టీ నా యకులువారికి అండగా ఉండాలని,వారితో కలిసి పని చేయాలనిచెప్పారు.పార్టీ నాయకత్వాన్ని కొత్త తరం చేపట్టాల్సిన సమయం ఆసన్నమయిం దన్నారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ విచారణకు బుచ్చిబాబు హాజరు



హైదరాబాద్: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడు ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) విచారణకు హాజరయ్యారు. హవాలా లావాదేవీలకు సంబంధించి అరుణ్ రామచంద్రన్ పిళ్లై, కంపెనీల చార్టెడ్ అకౌంటెంట్ బుచ్చిబాబును ఈడీ విచారించింది. సౌత్ గ్రూప్ లావాదేవీలపై బుచ్చిబాబు ను ఈడీ ప్రశ్నిస్తోంది. సౌత్ లాబీ పేరుతో రామచంద్రయ్య పిళ్లై మొత్తం వ్యవహారాన్ని నడిపినట్లు ఈడీ వద్ద ఆధారాలు ఉన్నాయి.

**బెనోయ్ బాబు పోలీసు కస్టడీ మరో నాలుగు రోజులు పొడిగింపు**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అధికారులు ప్రశ్నించేందుకు పెర్నోడ్ రికార్డ్ ఇంటర్నేషనల్ (బ్రాండ్స్) జనరల్ మేనేజర్ బెనోయ్ బాబు పోలీసు కస్టడీని కోర్టు నాలుగు రోజులు పొడిగించింది. అతని పోలీసు కస్టడీ గురువారంతో ముగిసింది. ఈ కేసులో తమకు ఆధారాలు లభించాయని, బెనోయ్ బాబు నుంచి మరిన్ని వివరాలు సేకరించాల్సి ఉందని ఈడీ అధికారులు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి హవాలా మార్గంలో భారీ మొత్తంలో నగదు రవాణా జరిగినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది. మునుపటి సమన్లకు పిళ్లై కుటుంబంలో వివాహాన్ని పేర్కొంటూ ఈడీని మరింత సమయం కోరారు.



## యూపీలో బలవంతపు మతమార్పిడులు

### రెండేళ్లలో 291 కేసులు, 597మంది అరెస్ట్

లఖనవూ, నవంబరు 18: ఉత్తరప్రదేశ్‌లో 2020 నుంచి ఇప్పటివరకు బలవంతపు మతమార్పిడులకు సంబంధించి 291 కేసులు నమోదయ్యాయి. 597 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని మంత్రి మండలి బలవంతపు మతమార్పిడులను నిషేధించే ఆర్డినెన్స్‌ను ఆమోదించిన రెండేళ్లు పూర్తి అయింది. అరెస్ట్ అయినవారికి సంబంధించి రాష్ట్రంలోని పలు కోర్టుల్లో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మొత్తం కేసుల్లో దాదాపు 59 మైనర్ల మతమార్పిడికి సంబంధించినవని అధికారులు చెప్పారు. జిల్లాల వారీగా చూస్తే బరేలీలో ఎక్కువ మతమార్పిడి కేసులు నమోదయ్యాయి. దివ్యాంగులైన పిల్లల్ని బల వంతంగా మతమార్పిడి చేస్తున్న ముఠాని పోలీసులు పట్టుకున్నారు. అయితే, అరెస్ట్ అయిన 597మందిలో ఒక్కరు కూడా తాము బలవంతపు మతమార్పిడులకు పాల్పడినట్లు ఒప్పుకోలేదని సమాచారం. ఈ చట్టం కింది అరెస్ట్ అయినవాళ్లు మతమార్పిడులకు పాల్పడినట్టు నిరూపణ అయితే కనిష్టంగా 3 ఏళ్లు, గరిష్టంగా 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తారు.




### విధ్వంసక కుట్రలో భాగంగానే

# నార్డ్ స్ట్రీమ్ పైప్ లైన్ ధ్వంసం




### స్వీడన్ ప్రాసిక్యూషన్ అథారిటీ ప్రాథమిక నిర్ధారణ

స్టాక్‌హోమ్: విధ్వంసక చర్యల్లో భాగంగానే నార్డ్ స్ట్రీమ్ గ్యాస్ పైప్‌లైన్‌ను ధ్వంసంచేశారని స్వీడన్ ప్రాసిక్యూషన్ అథారిటీ ప్రాథమికంగా నిర్ధారించింది. తమ నిరంతర విచారణలో నేరం ఎవరుచేశారని అనుమానించవచ్చో చూపుతుందని తెలిపారు. బాల్టిక్ సముద్రం కిందభాగాన రష్యా నుండి జర్మనీకి సహజ వాయువును తీసుకువెళుతున్న నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ల విభాగాలను ధ్వంసం చేసిన సెప్టెంబర్ పేలుళ్లను విధ్వంసకర చర్యలు అని స్వీడిష్ అధికారులు శుక్రవారం ధృవీకరించారు. తమ విశ్లేషణల్లో పేలుళ్లు జరిగిన ప్రదేశాల్లో అనేక విదేశీ వస్తువులపై పేలుడు పదార్థాల జాడలు కనిపించాయని ప్రాథమిక విచారణకు నాయకత్వం వహిస్తున్న ప్రాసిక్యూటర్ మాట్స్ లుంగ్‌క్విస్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘటనకు సంబంధించి మరింత విశ్వసనీయమైన నిర్ధారణలను రూపొందించడానికి సాంకేతిక విశ్లేషణలు కొనసాగుతున్నాయని తెలిపారు. సెప్టెంబరు చివరిలో డానిష్ ద్వీపం బోర్న్ హెూమ్ నుండి నార్డ్ స్ట్రీమ్ వరకు రెండు పైప్‌లైన్‌లపై నాలుగు పెద్ద గ్యాస్ లీక్‌లు కనుగొన్నారు. ప్రాథమిక తనిఖీల్లో విధ్వంసం జరిగిందనే అనుమానాలు బలపడ్డాయని ఇప్పటికే దర్యాప్తు అధికారులు తెలిపారు. లీకేజీలు అంతర్జాతీయ జలాల్లో ఉండగా, వాటిలో రెండు డానిష్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో, రెండు స్వీడన్ పరిధిలో ఉన్నాయి. అక్టోబరు చివరిలో స్వీడిష్ జోన్‌లోని నష్టాన్ని పరిశీలించడానికి నార్డ్ స్ట్రీమ్ రష్యన్ జెండాతో కూడిన పౌర నౌకను పంపింది. ఉక్రెయిన్‌పై మాస్కో దాడిపై పశ్చిమ ఆంక్షలకు ప్రతీకారంగా రష్యా యూరప్‌కు గ్యాస్ సరఫరాను తగ్గించింది. ఈ నేపథ్యంలో రష్యాను జర్మనీ కి అనుసంధానించే పైప్‌లైన్‌లు భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు కేంద్రంగా మారాయి. లీక్‌లు సంభవించినప్పుడు పైప్‌లైన్‌లు పని చేయనప్పటికీ, అవి రెండూ ఇప్పటికీ వాయువును కలిగి ఉన్నాయి. లీకైన గ్యాస్ నీటి ద్వారా వాతావరణంలోకి వ్యాపించింది. ఈ సంఘటనపై వాషింగ్టన్, మాస్కో రెండూ తమ ప్రమేయాన్ని నిరాకరించాయి. ఇదేసమయంలో ఒకరిపై ఒకరు ఆరోపణాస్త్రాలు సంధించుకున్నాయి.

# పశ్చిమ ఇండోనేషియాలో భూకంపం

### రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రత నమోదు



ఇండోనేషియా: పశ్చిమ ఇండోనేషియాలో సుమత్రా దీవులకు నైరుతి దిశలో 155 కిలోమీటర్లు (95 మైళ్లు) దూరంలో ఉన్న చిన్న ద్వీపం ఎంగానో సమీపంలో భూకంపం సంభవించింది. భూకంప కేంద్రం నిస్సార లోతు వద్ద రాత్రి 8:30 తర్వాత రిక్టర్ స్కేలుపై 6.9 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. అయితే నష్టం గురించి తక్షణ నివేదిక అందలేదు. అదే ప్రాంతంలో రాత్రి 9:07 గంటలకు 5.4 తీవ్రతతో మరో భూకంపం కూడా సంభవించిందని యుఎస్ జిఎస్ తెలిపింది.

మేము భూకంప కేంద్రానికి దగ్గరగా ఉన్న ఎంగానో ద్వీపంలో అధికారులతో కలసి తనిఖీ చేసాము, అక్కడ భూకంపం బలహీనంగా ఉందని వారు నివేదించారు, ఇప్పటివరకు ఆస్తినష్టం లేదా ప్రాణనష్టంపై ఎటువంటి నివేదికలు లేవు, అయితే మేము ఇంకా మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నామని జాతీయ విపత్తు ఉపశమన సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహరి ఎఎఫ్ పి న్యూస్ ఏజన్సీకి చెప్పారు.

విచిత్రంగా నాకు ఏమీ అనిపించలేదు. నేను ఇంకా బయటే ఉన్నాను, నా పొరుగువారితో మాట్లాడుతున్నాను, భూకంపం సంభవించినట్లు మాకు తెలియదు అని 34ఏళ్ల హెండ్రీ టాప్సరిల్లో చెప్పారు. భారతదేశంలోని హిందూ మహాసముద్ర సునామీ హెచ్చరిక, ఉపశమన వ్యవస్థ నుండి హెచ్చరిక ప్రకటన వెలువడింది. ఇండోనేషియా పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ పై దాని స్థానం కారణంగా తరచుగా భూకంపాలను సంభవిస్తుంటాయి. ఇది జపాన్ నుండి ఆగ్నేయాసియా, పసిఫిక్ బేసిన్ మీదుగా విస్తరించి ఉన్న టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొన్నపుడు సంభవిస్తుంది.

గతేడాది జనవరిలో సులవేసి దీవిలో 6.2 తీవ్రతతో సంభవించిన భూకంపం వల్ల 100 మందికి పైగా మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. 2018లో సులవేసి ద్వీపంలోని పాలూలో 7.5 తీవ్రతతో సంభవించిన భూకంపం, సునామీ కారణంగా 2,200 మందికి పైగా మరణించారు. 2004లో అచే ప్రావిన్స్‌లో 9.1 తీవ్రతతో భూకంపం సంభవించి, ఇండోనేషియాలో సునామీ వచ్చి 170,000 మందికి పైగా మరణించారు.

# ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత

● గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ తూర్పు (చైతన్యరథం) నవంబరు 18: అనుకోని ఉపద్రవాలు, కరెంటు షార్టు సర్క్యూట్ ప్రమాదాలు జరిగి నష్టపోయిన కుటుంబాల వారికి తగు నష్టపరిహారం ప్రభుత్వమే కల్పించాలని శాసనసభ్యులు గద్దె రామమోహన్ కోరారు. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు ఆదుకోవడమనేది ప్రభుత్వం కనీస బాధ్యత అని, వ్యక్తుల వల్ల కాదని తెలిపారు. శుక్రవారం ఉదయం 7వ డివిజన్ వుడ్పేట ఆర్చి రోడ్డు ఏరియాలో శాసనసభ్యులు గద్దె రామమోహన్ బాదుడే బాదుడు కార్యక్రమము నిర్వహించి స్థానికుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వుడ్పేటలో గురువారం ఉదయం షాట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రెబ్బరపు మరియానా కుటుంబానికి రూ.15000 ఆర్థిక సహాయాన్ని గద్దె రామమోహన్ స్వంత నిధులు అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గద్దె రామమోహన్ మాట్లాడుతూ అనుకోని ఉపద్రవాలు, కరెంటు షార్టు సర్క్యూటు వల్ల ప్రమాదాలు ఏర్పడినపుడు ఆయా కుటుంబాలు భారీగా నష్టపోతుంటాయని, అటువంటి సందర్భాల్లో గత ప్రభుత్వంలో చంద్రబాబు కుటుంబం మొత్తాన్ని ఆదుకునే విధంగా తగిన ఆర్థిక సహాయం అందజేసేవారని తెలిపారు. ఇటువంటి సందర్భాలలో ఖర్చు చేయడానికి ప్రభుత్వం వద్ద ప్రత్యేక నిధి ఉంటుందని, ఆ నిధి నుండి ఆర్థిక సహాయం అందజేయవచ్చునని వెల్లడించారు. ఉడ్పేటలో అగ్నిప్రమాద బాధితుడు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తుంటాడని, ప్రస్తుత పరిస్థితుల్లో కిరాయిలు లేక రోజు గడవడం కష్టంగా ఉన్న తరుణంలో కాలిపోయిన ఇంటి సామాన్లు కొనుక్కోవడం ఎంతో ప్రయాసతో కూడినదన్నారు. వారి నష్టాన్ని కొంతమేరకు పూడ్చేందుకు ఆ కుటుంబానికి తనవంతుగా రూ.15,000 అందజేయడం జరిగిందని, ఇటువంటి వారిని ప్రభుత్వమే పూర్తిగా ఆదుకోవాలని గద్దె రామమోహన్ కోరారు. టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు సొంగా సంజయ వర్మ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు ఎటువంటి కష్టమొచ్చినా శాసనసభ్యులు గద్దె రామమోహన్ ముందుగా స్పందించి వారిని ఆదుకుంటారని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగి రెబ్బరపు మరియానా కుటుంబం ఆర్థికంగా బాగా నష్టపోయిందని, సంఘటన విషయాన్ని తాము వివరించగా గద్దె రామమోహన్ స్పందించి ఆ కుటుంబానికి రూ.15,000 సహాయం అందించడం జరిగిందన్నారు. ఇటువంటి శాసనసభ్యులు ఉండడం తూర్పు నియోజకవర్గ ప్రజలు చేసుకున్న అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమములో గుమ్మడి గురు ప్రసాద్, దయాళ శిరీష గాంధీ, దోమకొండ రవి, కిల్లి తవిటయ్య, కొండపల్లి లక్ష్మణరావు, గద్దె రమేశ్, పేరేపి ఈశ్వర్, పెనుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు నోట్లో మట్టికొట్టే దుర్మార్గమైన చర్యలకు పాల్పడుతున్న కాపు రామచంద్రారెడ్డి

● కాలవ శ్రీనివాసులు ధ్వజం



రాయదుర్గం (చైతన్యరథం) నవంబరు 18: జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లలో నీళ్లున్నా ఆయకట్టు భూములు బీళ్లుగా దర్శనమిస్తున్నాయని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన గుమ్మఘట్ట టీడీపీ నాయకులు, రైతులతో కలిసి బిటిపి కాలువ దుస్థితిని, కలుగోడు చెరువును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడారు. అనంతపురం జిల్లాలో దాదాపు1100 చెరువుల్లో నీళ్లు పుష్కలంగా ఉన్నాయన్నారు. వాటికింద రబీలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించే అవకాశమున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పంటకాలువల మరమ్మత్తులకు పైసా నిధులు విదిల్చకుండా రైతులకు అన్యాయం చేస్తోందన్నారు. పంట కాలువల రిపేర్లకు నీటితీరువాకు లంకె పెట్టడం తగదన్నారు. గుమ్మఘట్ట మండలం కలుగోడు చెరువు చాలా ఏళ్ల తర్వాత పూర్తి స్థాయిలో నిండిందన్నారు. చెరువులో నీరున్నా ఆయకట్టుకు ఎందుకు వదలడం లేదని కాలవ ప్రశ్నించారు. గుమ్మఘట్ట వైసీపీ జెడ్పిటీసీ టెంకాయల మహేష్ కలుగోడు చెరువు తూమును మూసేయడంతో పాటు పంట కాలువలను ధ్వంసం చేసి దాని ఆనవాళ్లు లేకుండా ఆక్రమించాడన్నారు. వైసీపీ నాయకుల స్వార్థం వల్లే తూములకు నీటిని వదలడం లేదన్నారు. పిల్ల కాలువలను, తూములను నామరూపాలు లేకుండా చేశారని ఆయన మండిపడ్డారు. వైసీపీ నాయకులు అధికార బలంతో అందిన కాడికి ప్రజాధనాన్ని దోచుకొని, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకొవడంతో పాటు చెరువు కాలువలను కబ్జా చేయడం వల్ల సాగునీరు పంటలకు అందడం లేదన్నారు. రైతు నోట్లో మట్టికొట్టే దుర్మార్గమైన చర్యలకు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి బాధ్యత వహిస్తాడా అంటూ కాలవ ప్రశ్నించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నీటితో నిండి ఉన్న 1100 చెరువులు కింద ఆయకట్టుకు నీళు ఇవ్వడానికి తక్షణం తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగరాజు, బిటిపి మాజీ చైర్మన్ కాలువ నాగరాజు, జిల్లా రైతు అధికార ప్రతినిధి దానవేంద్ర, క్లస్టర్ ఇంఛార్జీ కాలవ సన్నన్న, కేపి దొడ్డి నాగరాజు, మాజీ సర్పంచులు మోహన్ రంగ, గంగాధర, తిప్పేస్వామి, మాజీ ఎంపిటిసి గోవింద్, రంగారెడ్డి, కేపి కుంట రాము, బిటిపి చిన్నికృష్ణ, రాజు, జయరాం రెడ్డి, అంజి, సురేష్, కుషల్, తిమ్మప్ప, గొల్ల గోవిందప్ప, బంజోబ, లోకేష్, యువత రమేష్, దేవరాజు, బసిర్, గంగప్ప, రంగచేడు అంజి, ఏకాంతప్ప, రామాంజనేయులు, కేపి కుంట శీనా,పైతోట అంజి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని పీక్కుతింటున్న జగన్‌రెడ్డి

● ప్రభుత్వంపై ముద్దరబోయిన మండిపాటు



నూజివీడు (చైతన్యరథం) నవంబరు 18: ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... ప్రజల్ని పీక్కుతింటున్నాడని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఐదో వార్డులో మన ఇంటికి మన ముద్దరబోయిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడున్నర సంవత్సరాలలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. సరాసరిన ఆరునెలలకు ఒకసారి విద్యుత్ ఛార్జీలు, సంవత్సరానికి ఒకసారి ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్నులు పెంచి ప్రజల్ని అనేక ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు తగ్గకపోగా ధరల పెరుగుదలతో పేద మధ్యతరగతి వర్గాలు మరింత చితికిపోయాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధిస్తానని హామీ ఇచ్చిన జగన్‌రెడ్డి... ఇప్పటి వరకు హోదాపై కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించలేదన్నారు. జగన్‌రెడ్డి మీరు సాధించింది ఏమిటీ? అంటూ ముద్దరబోయిన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్,పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి చంద్రశేఖర్ వీర కుమార్, వార్డు ప్రెసిడెంట్ మేకల రఘు, ప్రధాన కార్యదర్శి బొందిలి జయ ప్రతాప్ సింగ్, ఉపాధ్యక్షులు బొందిలి పీతాంబర్ సింగ్, కార్యదర్శి పగడాల శ్రీనివాసరావు, బొబ్బిలి రామకృష్ణారావు,ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ కమిటీ సభ్యురాలు గొల్లు దుర్గ దేవి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మండ శ్రీనివాసరావు,కౌన్సిలర్ దాసరి స్వామి, యార్లగడ్డ ప్రసాద్,మాజి కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు, పాదం సత్యనారాయణ, వేమూరి కృష్ణ,పట్టణ తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ శుభాని,నూజివీడు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ తాళం.వెంకటేశ్వరరావు, పటాన్ వజీర్, వేమారెడ్డి రామరాజు,రాయి రంగారావు, చీపు.రాంప్రసాద్,గోళ్ళ చింతాలు, కండోజి, కాటూరి దుర్గాప్రసాద్,షేక్ మునాఫ్,సి.రెడ్డి సత్యనారాయణ,షేక్ జిలానీ, ఆలూరి నాగేశ్వరావు,తురకా మాణిక్యాలరావు,తేనేటి కిరణ్,తుమ్మలపల్లి అశోక్, తల్లిబోయిన వెంకటేష్, కృష్ణ, పందేటి వెంకటేశ్వరరావు,రవి బాబు,నల్లిబోయిన కోటేశ్వరరావు,కొణతం మారయ్య బాబు మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కైకలూరులో జయమంగళ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



కైకలూరు (చైతన్యరథం) నవంబరు 18: రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలం మండవల్లి గ్రామం బిసి కాలనీలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జయమంగళ వెంకటరమణ బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ బిసిల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక పార్టీ ఏదైనా ఉంది అంటే ఒక్క తెలుగుదేశం పార్టీనే అని గర్వంగా చెప్పగలమన్నారు. ఆదరణ పథకం పేరుతో అనేక కులాల వారికి కుల వృత్తుల సామాగ్రిని అందించిన ఘనత టీడీపీదేనని, బిసి కార్పొరేషన్ పేరుతో పేదలకు రుణాలు ఇప్పించి వారికి భరోసా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు నారగాని వి.వి నాగేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు గుడివాడ మురళి, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు ముళ్ళపూడి సత్తిబాబు, సీనియర్ నాయకులు గనిశెట్టి మెహర్, నియోజకవర్గ బిసి.సెల్ ఉపాధ్యక్షులు మారగాని మురళీకృష్ణ, రాష్ట్ర తెలుగురైతు అధికారప్రతినిధి సయ్యపరాజు గుర్రాజు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పాముల జోసెఫ్ తంబీ, రాష్ట్ర యాదవ సాధికార కమిటీ కార్యదర్శి తలారి రాజేష్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పళ్లెం వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బొర్రంపల్లి కృష్ణారావు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి వీరవల్లి శివయ్య, మండలపార్టీ ఎస్సీసెల్ అధ్యక్షులు కారే రాజు, మండలపార్టీ మాజీ కార్యదర్శి బల్లవరపు పాపయ్య, అరేపి మణికంఠ, గాజులపల్లి కాశి, గంగనపల్లి నాగరాజు, కానుకొల్లు గ్రామపార్టీ ప్రధానకార్యదర్శి కోసూరి మాణిక్యాలరావు, సింహాద్రి నాగరాజు, నారగాని శివ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో నజీర్ ఆధ్వర్యాన బాదుడే బాదుడు



గుంటూరు (చైతన్యరథం), నవంబర్ 18: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేదలకు ఆసరా లేదు, మధ్య తరగతి ప్రజలకు భరోసా లేదు, సంపన్న వర్గాలకు రక్షణ లేదని గుంటూరు తూర్పు ఇన్ చార్జి నజీర్ అహమ్మద్ పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజక వర్గం స 4వ డివిజన్ పాత గుంటూరు జెండా చెట్టు దగ్గర నుండి శుక్రవారం బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇంటిఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రజాసమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపారు. ఈ కార్యక్రమం లో 4వడివిజన్ ప్రెసిడెంట్, కార్యవర్గం టీడీపీ నాయకులు, కార్పొరేటర్లు, మహిళా విభాగం మహిళలు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ రాజకీయాలకు నాంది వైయస్ కుటుంబం



తుని (చైతన్యరథం) నవంబరు 18: ఫ్యాక్షన్ రాజకీయాలు గతంలో కేవలం రాయలసీమ ప్రాంతానికే పరిమితమైయాయని, కానీ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రశాంతతకు మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో సైతం నేడు ఫ్యాక్షన్ తరహా రాజకీయాలు, దాడులు జరగడం బాధాకరమని పార్లమెంట్ టీడీపీ కో ఆర్డినేటర్ బండారు సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. తునిలో దుండగుడి చేతిలో గాయపడిన టీడీపీ నేత శేషగిరిరావును శుక్రవారం పరామర్శించారు. ఘటన జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అధికార పార్టీ మంత్రులే ఫ్యాక్షన్ రాజకీయాలు చేపడుతున్నారని, మంత్రులే మద్యం సేవించి ప్రెస్‌మీట్ పెట్టడం దురదృష్టకరమన్నారు. మాజీ దేవదాయ శాఖ చైర్మన్ శేషగిరిరావుపై హత్య ప్రయత్నం చేయడం వెనుక మంత్రి దాడిశెట్టి రాజా హస్తం ఉందన్న ఆయన ఘటనకు బాధ్యుడిని చేస్తూ రాజాను ప్రభుత్వం వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు నాంది వైఎస్ కుటుంబమని, వైసీపీ వేధింపులకు తాళలేక రాష్ట్రంలో అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. ఏపీలో అసలు పోలీస్ వ్యవస్థ ఉందా? అని బండారు ప్రశ్నించారు. దాడిశెట్టి రాజా లాంటి నేతలు పదవి చూసుకుని ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులకు రాజకీయాల్లో తావులేదని, టీడీపీ శ్రేణులపై దాడులకు చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వమే చేపట్టాలి

● దువ్వలో డిమాండ్ చేసిన రైతులు



తణుకు (చైతన్యరథం) నవంబరు 19: రైతు భరోసా కేంద్రల విధానాలను వ్యతిరేకిస్తూ తణుకు మండలం దువ్వ జాతీయ రహదారిపై దువ్వ గ్రామ రైతులు నిరసనకు దిగారు. రైతు భరోసా కేంద్రలలో అన్‌లైన్ విధానం పనిచేయకపోవడంతో ధాన్యం కొనుగోలు చేయాలనేని పరిస్థితి నెలకొందని, ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కష్టపడి పండించిన పంటకు గిట్టు ధర ఇవ్వక, సరైన సమయంలో కొనుగోలు చేయకపోతే ఎలా అని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. పంటను ప్రభుత్వమే గిట్టుబాటుధర కల్పించి కొనుగోలు చేయాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

## మైనార్టీలపై ప్రేమ ఉంటే ఉర్దు జూనియర్ కళాశాల ప్రారంభించాలి

● జితేంద్రగౌడ్ డిమాండ్



గుంతకల్లు (చైతన్యరథం) నవంబరు 18: ఉర్దు జూనియర్ కళాశాలను ప్రారంభించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని జగన్‌రెడ్డి ప్రభుత్వానికి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ సవాల్ విసిరారు. శుక్రవారం గుంతకల్లు పట్టణంలో ఉర్దు జూనియర్ కళాశాల ప్రారంభించాలని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్‌డీవో కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆర్‌డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జితేంద్రగౌడ్ మాట్లాడుతూ... చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుంతకల్లు పట్టణంలో మైనారిటీల కోసం ఒక ఉర్దు జూనియర్ కళాశాల ఏర్పాటు అనుమతులు ఇచ్చారని, దాదాపు రూ. 12కోట్ల వ్యయంతో నిర్మించడం జరిగిందని అయినా ఇంత వరకు ఆ కళాశాల ప్రారంభానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. నాడు ఎన్నికల్లో కోడ్ కారణంగా కళాశాలను ప్రారంభించలేక పోయామని, మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ఇప్పటి వరకు ఉర్దు కళాశాల ప్రారంభించకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గ మూడు మండలాలు గుత్తి, గుంతకల్లు, పామిడి పట్టణాల, మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి బాదుడుకు జనం బెంబేలు

● వినుకొండలో జీవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



వినుకొండ (చైతన్యరథం) నవంబరు 18: వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు, ఇసుక, పెట్రోలు, డీజిల్, ఇంటి, చెత్త పన్ను, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారం పెంచిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ జీ.వీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. నియోజకవర్గంలోని వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాలకు 2019లో నెలవారీ ఖర్చులకు రూ.11వేలు సరిపోయేదన్నారు. 2022లో రూ.20వేలకు పైగా ఖర్చవుతోందని తెలిపారు. సంవత్సరానికి ప్రతి కుటుంబం నుంచి జగన్ పన్నుల రూపంలో రూ.1.08లక్షలు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆక్వా రైతులను నిండా ముంచిన జగన్ సర్కార్

● గుడివాడలో రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆందోళన




గుడివాడ (చైతన్యరథం) నవంబరు 18: ఆక్వా రైతులపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు గుడివాడలో ఆందోళన చేపట్టారు. గుడివాడ మత్స్యశాఖ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. రొయ్యకు మద్దతు ధర ప్రకటించి, విద్యుత్ సబ్సిడీలను పునరుద్ధరించాలంటూ ఆక్వా రైతులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆక్వా రైతుల సమస్యలపై ముఖ్యమంత్రికి రాసిన లేఖను మత్స్యశాఖ అధికారులకు మాజీ ఎమ్మెల్యే రావి అందజేశారు. దయచేసి తమను ఆదుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆత్మహత్యే రైతులకు శరణ్యమని హెచ్చరించారు. అనంతరం రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... దేశంలో మొదటి స్థానంలో ఉన్న ఆక్వా రంగాన్ని వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ అసమర్థ విధానాలతో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల సమస్యలపై పోరుబాట

● ఈనెల 21 నుంచి 30 వరకు హాస్టళ్ల సందర్శన : ఎం.వి ప్రణవ్



విశాఖ (చైతన్యరథం) నవంబరు 19: సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరు బాట నిర్వహించనున్నట్లు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి ప్రణవ్ గోపాల్ తెలిపారు. ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు హాస్టళ్లను సందర్శిస్తామని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులపై సవతి తల్లి ప్రేమ చూపుతోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను సీఎం చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారాన్ని అందించడంలో జగన్ సర్కార్ విఫలమైందన్నారు. రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని, హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించక పోతే.. తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# సర్పంచ్‌లు గ్రామ పంచాయతీల కరెంటు బిల్లులు చెల్లించవద్దు : వై.వీ.బీ

● పాత పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వమే కరెంటు బిల్లులు చెల్లించాలి




విజయవాడ (చైతన్యరథం) నవంబరు 18: సర్పంచ్‌లు గ్రామ పంచాయతీల కరెంటు బిల్లులు చెల్లించవద్దు అని, పాత పద్ధతి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమే కరెంట్ బిల్లులు చెల్లించాలని పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన సర్పంచుల నిధులు రూ.8,660 కోట్లు వెంటనే వెనక్కి తిరిగి ఇచ్చేయలన్నారు. సర్పంచ్లకు, ఎంపిటిసిలకు రూ.15,000 గౌరవ వేతనం ఇవ్వాలని వై.వీ.బీ ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కమిటీ సమావేశాలు శుక్రవారం ఉదయం విజయవాడలోని బాలోత్సవ భవన్లో జరిగాయి. ఈ సమావేశానికి 26 జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘాలకు చెందిన జిల్లా, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామానికి సేవ చేద్దామని ఎన్నో ఆశలతో, ఆశయాలతో ఎన్నికైన సర్పంచులు పలు ఇబ్బందులు పడుతున్నారని, 73,74వ రాజ్యాంగ సవరణ చట్టాల ద్వారా సర్పంచులకు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులకు ఇవ్వవలసిన నిధులు, విధులు అధికారాలను ఇవ్వకపోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన (2018 - 19 నుంచి 2021 -22 వరకు) 14,15వ ఆర్థిక సంఘం నిధులు రూ.8,660 కోట్లను దారి మళ్ళించడం దుర్మార్గమన్నారు. సర్పంచులు ఉత్సవ విగ్రహాలు లాగా మిగిలిపోతున్నారని అన్నారు.

అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కేంద్రం పంపిన ఆర్థిక సంఘం నిధులు కరెంటు బిల్లులకు జమ చేసుకున్నామని చెప్పడం అనైతికమని, నిజంగా ప్రభుత్వమే విద్యుత్ బిల్లులు చెల్లించి ఉంటే కరెంట్ బిల్లులు కట్టినట్లు రసీదులు మా సర్పంచులకు ఎందుకు పంపించడం లేదని వై.వీ.బీ ప్రశ్నించారు. అసలు గ్రామ పంచాయితీలకు కరెంటు మీటర్లు ఉన్నాయా ? మీటర్లలో కరెంటు ఎన్ని యూనిట్లు ఉపయోగించారో రీడింగ్ తీసి గ్రామపంచాయితీలకు ఇచ్చారా?, గ్రామ పంచాయితీలకు కరెంటు బిల్లు ఎంత కట్టాలరో బిల్లు పంపించాలన్నారు. కరెంటు బకాయిల కింద జమ చేసుకున్న రూ.8,660 కోట్లకు ఆయా పంచాయతీలకు డబ్బులు కట్టినట్లు రసీదులు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. గ్రామపంచాయితీలలో నిధులు జమ చేసి సర్పంచ్ సంతకం లేకుండా మీరు ఎలా డ్రాచేస్తారు? రాష్ట్ర ప్రభుత్వ నిధులు కేంద్ర ప్రభుత్వం మీ లాగా దొంగతనంగా డ్రాచేస్తే మీరు ఉరుకొంటారా? మీరు రాష్ట్రానికి ఎంత జవాబు దారిగా ఉంటారో! సర్పంచ్ గ్రామానికి అంతే సార్! మీరు ఆర్థిక మంత్రిగా ఉండి తప్పు చేస్తే చదువు కొన్న వారికీ తప్పా ఎవ్వరికి తెలియదు ! 14,15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా ఖర్చు చేశారో కేంద్ర ప్రభుత్వానికి యూసీలు ఇచ్చారా? లేదా చెప్పాలన్నారు. గత ప్రభుత్వాలు మరి మీరు మాత్రం పాత బకాయిలంటూ కేంద్ర ప్రభుత్వం పంపిన ఆర్థిక సంఘం నిధులన్నీ దారి మళ్లించి విద్యుత్ బకాయిలు కింద జమ చేసుకున్నాము అని చెప్పడం రాజ్యాంగ మరియు చట్ట వ్యతిరేకమని, ఇప్పటికైనా మీరు చెప్పే కట్టుకథలు పక్కనబెట్టి కేంద్ర ప్రభుత్వం పంపించిన ఆర్థిక సంఘం నిధులు రూ.8,660 కోట్లను వెంటనే పంచాయతీల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. మా న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం, రాష్ట్రంలోని 12,918 మంది సర్పంచులంతా రాజకీయాలకు అతీతంగా ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఛాంబర్, సర్పంచుల సంఘం నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి (కృష్ణాజిల్లా), బిర్రు ప్రతాప రెడ్డి (కర్నూలు జిల్లా), సింగంశెట్టి సుబ్బరామయ్య (తిరుపతి జిల్లా), కాసర నేని మురళి (కృష్ణాజిల్లా), అనేపు రామకృష్ణ నాయుడు (శ్రీకాకుళం జిల్లా), చుక్క ధనుంజయ్ యాదవ్ (చిత్తూరు జిల్లా), వానపల్లి ముత్యాలరావు (విశాఖ జిల్లా), చింతకాయల ముత్యాలు (అనకాపల్లి జిల్లా), బొర్రా నాగరాజు (అల్లూరి సీతారామరాజు జిల్లా), కడలి గోపాలరావు పశ్చిమ (గోదావరి జిల్లా), ఎం శివ శంకర్ యాదవ్ (కృష్ణాజిల్లా), ఎస్ మునిరెడ్డి (కడప జిల్లా), రంగయ్య (అనంతపురం జిల్లా), బెజవాడ శ్రీరామ్మూర్తి (ప్రకాశం జిల్లా), గోగినేని వసుధ, మానం విజేత (గుంటూరు జిల్లా), రావి పాటి సంధ్య, ఎలవర్తి లక్ష్మి, దేగల కృష్ణమూర్తి, వీరభద్రయ్య, వసంత కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# ఎంపీ ఎమ్.వి.వి నిర్మాణాలపై నిగ్గు తేల్చాలి

● విశాఖ టీడీపీ నేతల డిమాండ్




విశాఖ (చైతన్యరథం) నవంబరు 18: ఎంపీ ఎమ్.వి.వి సత్యనారాయణ నిర్మిస్తున్న స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై వెంటనే నిగ్గు తేల్చాలని విశాఖ టీడీపీ నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని 10.57 ఎకరాల్లో నిర్మాణంలో ఉన్న స్థలానికి లే అవుట్ అప్రూవల్ గతంలో పొందిన హక్కుదారులు వేరు... నిజమైన హక్కుదారులతో కాకుండా సంబంధంలేని వ్యక్తులతో ఒప్పందం ఎలా చేసుకున్నారని ప్రశ్నించారు. సంబంధంలేని గొట్టుపల్లి వారితో ఒప్పందం ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. సర్వే నెంబర్ 52/సి స్థలాన్ని పార్కుగా జీవీఎమ్‌సీ గతంలోనే రిజిస్ట్రేషన్ జరిగిందని, ఆ స్థలాన్ని ఎమ్.వికి ఎలా దఖలు పరిచారని ప్రశ్నించారు. ఒకసారి ప్రభుత్వానికి రిజిస్ట్రేషను చేసిన స్థలంలో మళ్లీ ఎలా రిజిస్ట్రేషన్ చేయిస్తారని నిలదీశారు. నిర్మాణంలో ఉన్న స్థలం మీదుగా పోలవరం కాలువ మాస్టర్ ప్లాన్‌లో మార్క్ చేశారు. ఆస్థలం మీదుగా నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి. యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని భూకబ్జాలకు పాల్పడ్డారని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు, విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, విశాఖ ప్రధాన కార్యదర్శ పాశర్ల ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోండా జగన్, తెలుగు యువత అధ్యక్షులు వలిసెట్టి తాతాజీ, ఎస్సీసెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో తెలుగు మహిళా సమావేశం



రామచంద్రపురం (చైతన్యరథం) నవంబరు 18: సాయంత్రం రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుమహిళల సమావేశం జరిగింది. తెలుగు మహిళ అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా నేటి ప్రభుత్వ పాలనలో మహిళా లోకం పడుతున్న కష్ట, నష్టాలు - అధికమైన నిత్యావసర వస్తువుల ధరలతో మహిళలు కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. గ్రామాల వారీగా పార్టీ సమావేశాల కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో షేక్ శంషాద్ బేగమ్, వంజరపు రాజేశ్వరి, బొమ్మిడి సోమాలమ్మ , సూదంశెట్టి వనిత, దొమ్మలపాటి విజయలక్ష్మి, ఖండవల్లి దుర్గాదేవి, బళ్ళ లక్ష్మి, సరిదే రాశి, చొల్లంగి భానుప్రియ , సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్

● శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో 118వ రోజు పేదలకు భోజనం అందజేత



జగ్గయ్యపేట (చైతన్యరథం) నవంబరు 18: జగ్గయ్యపేట పట్టణంలో శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో అన్న క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతుంది. శుక్రవారం 118 రోజు పేదలకు ఉచితంగా భోజనం అందజేశారు. జగ్గయ్యపేట టౌన్‌కు అనేక మంది గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు వివిధ పనులపై వస్తుంటారని, పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదనే ఉద్దేశంతోనే పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజనం అందిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. శుక్రవారం అన్న క్యాంటీన్లో 647 మంది భోజనం చేశారని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శ్రీరాం చినబాబు, కొఠారి సత్యనారాయణ ప్రసాద్, ఏలూరి గోపాలరావు, మైనేని రాధ క్రిష్ణ, బాలాజి సింగ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, గన్నవరపు పుల్లయ్య, మరేపల్లి శౌరి, కొర్రకుటి సైదులు, చెరుకూరి నాగరాజు,గంజీ కొండ, సర్వేపల్లి శ్రీను, మల్లెల వెంకట్, కుంటే గొర్ల లక్ష్మణ్, పల్లెబోయిన నాగరాజు,నర్రి నరేష్, కొండేటి గోపి, ఉమ్మర్, పితాని హరినాథ్, పితాని శ్రీనాథ్, సైదులు, వేట వెంకయ్య, పతకమూడి రామచంద్రరావు, మరియు ఎస్ఎల్‌టీ స్టాఫ్ నారెడ్ల జయ్ రెడ్డి,మహంకాళి సుధాకర్, షేక్ నాగుల్ మీరా, బాల తదితరులు పాల్గొన్నారు.

# తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో 107వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్





నందిగామ (చైతన్యరథం) నవంబరు 18: నందిగామ నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో శుక్రవారం 107వ రోజు స్థానిక గాంధీ సెంటర్ నుందు అన్న క్యాంటీన్ కొనసాగింది. నందిగామ నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రి, బ్యాంకులకు విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్ళకూడదని ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడం అదృష్టంగా భావిస్తున్నామని తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. ఎన్ని ఆటంకాలు, అరాచకాలు, అడ్డంకులు పెట్టిన సరే ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం చేస్తామన్నారు. అన్నా క్యాంటీన్‌కి సహకరిస్తున్న దాతలకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం చెల్లించాలి

● అనంతపురం మైనార్టీ నేతల డిమాండ్



అనంతపురం (చైతన్యరథం) నవంబరు 18: అనంతపురం జిల్లాలోని బొమ్మనహాల్ మండలం, ఉంతకల్ గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు షేకునుబీ, మానన్సూర్ బాషలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని, బళ్ళారి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతి చెందిన ఒక్కొక్క కుటుంబ సభ్యులకు 25 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా తెలుగుదేశం పార్టి మైనార్టీ కమిటీ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సాలార్ బాషా, తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు గౌస్ పీరా, అధికార ప్రతినిధి బాబావలి, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షులు అజీజ్, టీఎన్‌టీయూసీ నగర అధ్యక్షులు పూల బాషా, మీడియా కోఆర్డినేటర్ ఎస్.ఎమ్ బాషా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్. ఖలందర్, రజాక్, ఎస్.ఎమ్ బాషా,రఫీ, షౌకత్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

# పండిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

● దువ్వలో రైతులకు అండగా నిలిచిన టీడీపీ నేతలు



తణుకు (చైతన్యరథం) నవంబరు 18: దువ్వలో ధాన్యం కొనుగోలులో జరుగుతున్న ఇబ్బందులపై దువ్వ ఆర్బీకే వద్ద రైతులతో కలిసి ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, నిడదవోలు మాజీ శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, మాజీ మంత్రివర్యులు పీతల సుజాత, తాడేపల్లిగూడెం టీడీపీ బాధ్యులు వలవల బాజీ, ఉంగుటూరు నియోజకవర్గ టీడీపీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీకే ద్వారా ధాన్యం కొనుగోలులో కొత్తగా వచ్చిన విధానాలతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒక రైతుకు మూడూ చోట్ల భూమి ఉంటే ఆన్లైలో రైతుపేర 3 మిల్లులు చూపించడంతో అవాక్కైన రైతు ఇదేమిటని ప్రశ్నించగా సరైనా సమాధానం రాకపోవడంతో రైతాంగం ఆందోళనలో ఉందన్నారు. కళ్ళాలల్లో ధాన్యం ఉంచి ఆర్బీకేల చుట్టూ తిరగడం, ఆర్బీకే ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయకపోవడంతో వాతవారణం అనుకూలించక అన్నదాతలు అందోళనలో ఉన్నారని అన్నారు. దువ్వ ఆర్బీకె సెంటర్‌లో అన్‌లైన్ పనిచేయడం లేదని అధికారులు చెప్పడంపై గన్నీ మండిపడ్డారు. వెంటనే సివిల్ సప్లై జిల్లా అధికారితో మాట్లాడి రైతులకు ఆన్ లైన్‌లో కాకుండా ఆఫ్ లైన్ లో(నేరుగా) వెంటనే సంచులు ఇవ్వాలన్నారు. పండిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# జనంపై జగన్‌రెడ్డి బాదుడే బాదుడు

● అనపర్తిలో నల్లిమిల్లి ఆధ్వర్యంలో నిరసన



అనపర్తి (చైతన్యరథం) నవంబరు 18: జనంపై జగన్‌రెడ్డి బాదుడు నిరంతరం కొనసాగిస్తున్నారని, ప్రజల్ని వన్నుల రూపంలో పీక్కుతినడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగుతోందని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. తూర్పుగోదావరి జిల్లా జిల్లా అనపర్తి మండలం రామవరంలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, ధ్యానం కొనుగోలు చేయాలని, విద్యుత్ కోతలను నివారించాలనే నినాదంతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు దత్తుడు శ్రీను, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, మండల పార్టీ ఎస్సి అధ్యక్షులు బాబురావు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి సత్య,మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, భాస్కరరావు, రాంబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డ్ మెంబర్ సురేష్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా టీఎన్‌టీయూసీ కార్యదర్శి దోసారెడ్డి, తూర్పు గోదావరి జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు తేనేల శ్రీను, రాష్ట్ర అంగన్వాడీ సాధికార కమిటీ సభ్యురాలు మల్లీశ్వరి, సుభాషిణి, అనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ వెంకటరెడ్డి, వైజాగ్ జీవీ శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, మాచవరం రెడ్డి, సంజీవ రెడ్డి, సత్తుమ్, కోటిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కాశీ, శివ, సునీల్ రెడ్డి, దుర్గారెడ్డి, సూరిబాబు, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్‌రెడ్డి

● ఆగ్రహం వ్యక్తం చేసిన బచ్చుల అర్జునుడు



గన్నవరం (చైతన్యరథం) నవంబరు 18: బాపులపాడు మండలం కొత్తపల్లి, కొయ్యూరు మరియు మడిచర్ల గ్రామాలలో గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ చైతన్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు, టీడీపీ ఇన్‌ఛార్జ్ బచ్చుల అర్జునుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకు వద్రానం హరిబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జునుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్‌రెడ్డి కొల్లగొట్టిన నల్లధనాన్ని ప్రత్యేక విమానాల్లో తరలిస్తున్నాడని ఆక్షేపించారు. బేగంపేట విమానాశ్రయంతో పాటు విజయవాడ విమానాశ్రయంలో విమానాల రాకపోకలపై కూడా దర్యాప్తు జరపాలి అని కోరారు. ఏరికోరి విమానయాన సలహాదారుగా భరత్‌రెడ్డి నియామకం వెనుక ఉన్న కుట్రలను చేదించాలి అని కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు హరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని దీనికి కారణం గత రెండు సంవత్సరాల నుండి నియోజకవర్గ బాధ్యతలు చేపట్టిన బచ్చుల అర్జునుడు పనితనమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, సీనియర్ నాయకుడు చిరుమామిళ్ల సూర్యం, వల్లూరిపల్లి నాగేశ్వర రామకృష్ణ ప్రసాద్, సమ్మెట సాంబశివరావు, కాగిత వెంకటేశ్వరరావు, షేక్ సుభాని, పొట్లూరి కృష్ణమూర్తి, షేక్ హుస్సేన్, పొట్లూరి ప్రసాద్, అక్కినేని రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ సమక్షంలో పార్టీలోకి చేరికలు

● గోకవరం మండలంలో జ్యోతుల నవీన్ పాదయాత్ర



జగ్గంపేట (చైతన్యరథం) నవంబరు 18: గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ గోకవరం మండల పాదయాత్ర ప్రారంభమైంది. ముందుగా జగ్గంపేట నియోజకవర్గం నలుమూలల నుండి సర్పంచ్ పురం శెట్టి శివాజీ ఇంటికి చేరుకుని ర్యాలీగా బయలుదేరి గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన వైసీపీ శ్రేణులు జ్యోతుల నవీన్ కుమార్ పాదయాత్రలో పాల్గొని పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, గ్యాస్ చార్జీలు తగ్గించాలని, రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, అడబాల వెంకటేశ్వరరావు, కోర్పు సాయి తేజ, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, ఉంగరాల రాము, ఈది అశోక్ , గునిపే భరత్, అచ్చన్న దొర, ఉంగరాల గణేష్, గుండా శివప్రసాద్, జంపన సీతారామచంద్ర వర్మ, అనుకుల శ్రీకాంత్, పురం శెట్టి శివాజీ, వుండమట్ల దొరబాబు, వల్లేపల్లి సత్యనారాయణ, కోడూరి సత్తిబాబు, సాలాపు నల మహారాజు, పోసిన ప్రసాద్, ఎస్ బాబు, అడబాల భాస్కరరావు, పైడిపాల సూరిబాబు, పైడిపాల సత్యనారాయణ, గల్లా రాంబాబు,గళ్ళ కృష్ణ, ఆకుల కాశి, నారా ప్రసాద్,సత్యం పెద్దబ్బులు, ఇదుదల అర్జున్‌రావు, కోన శివనాయుడు, పిట్టా అరుణ్, కొంగరపు రాజు, కోలా ఏసుబాబు, మండిగ గంగాధర్, మండిగ బాలాజీ, జగ్గంపేట నియోజకవర్గంలోని వేలాది మంది టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మాయమాటలు చెప్పడం తప్ప సాధించింది శూన్యం

● బడేటి చంటి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు



ఏలూరు (చైతన్యరథం) నవంబరు 18: నగదు జమ పేరుతో మాయమాటలు చెప్పడం తప్ప అభివృద్ధి చేయడం చేతగానీ జగన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బడేటి చంటి ఆక్షేపించారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకు ఆయన ప్రజా చైతన్యం పేరుతో చేపట్టిన పాదయాత్ర స్థానిక 44వ డివిజన్ నూకాలమ్మ గుడి వద్ద నుంచి ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడంతో పాటు ప్రభుత్వ తీరును ఎండగడుతూ ముద్రించిన కరపత్రాలను బడేటి చంటి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో కనీస సౌకర్యాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించకుండా ప్రజల నుంచి చెత్త పన్ను పేరిట సొమ్ముల వసూళ్లకు పాల్పడడం దారుణమని ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఈ మూడున్నరేళ్లల్లో జగన్ ప్రభుత్వం చేసిందేమి లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రైతుల పంటలకు కనీస మద్దతు ధర లభించక తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అన్ని వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే వైసీపీ నాయకులు తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలకు అనుగుణంగా వ్యక్తిగత దూషణలకు దిగుతూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రశాంతంగా ఉన్న ఏలూరులో నగరంలో అశాంతి కల్పించేందుకు విధ్వంసకర దాడులకు పాల్పడడం సిగ్గుచేటని బడేటి చంటి పేర్కొన్నారు. వ్యక్తిగత ఎజెండాతో ప్రజలకు సహాయం చేస్తున్నవారి పట్ల అమానుషంగా వ్యవహరించడం దారుణమన్నారు. ఇటువంటి తుగ్లక్ నిర్ణయాలు తీసుకుంటే గద్దె నెక్కించిన ప్రజలే గుణపాఠం చెపుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెల్లిపాక వెంకన్న, డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మల్లెపురము, డివిజన్ ఇన్‌చార్జ్ చౌటుపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

### గుళ్లకమ్మగేట్లు పెట్టలేనోడు

# 3రాజధానులు కడతాడా?



ఒంగోలు (చైతన్యరథం), నవంబర్ 18: గుళ్లకమ్మ ప్రాజెక్టుకు మూడు గేట్లు పెట్టలేనివాడు మూడు రాజధానులు ఏం కడతాడు? ప్రాజెక్టు నిర్వహణ చేతకాని, డ్యాములను కాపాడాలని దద్దమ్మ జగన్ రెడ్డి అని టిడిపి ప్రకాశం జిల్లా నేతలు తీవ్రంగా దుయ్యబట్టారు. మద్దిపాడు మండలం మల్లవరంలోని కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టును టిడిపి నేతలు ఉమ్మడి ప్రకాశం జిల్లా తెదేపా ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బిఎన్ విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి సందర్శించారు. ఇటీవల వరదనీటి ఉధృతికి కొట్టుకుపోయిన గేటు మరమ్మత్తు పనులను పరిశీలించారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులను నట్టేటముంచారు!**

ఈ సందర్భంగా అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఉమ్మడి ప్రకాశం రైతులు, ప్రజలను నట్టేటముంచారు. త్రాగు,సాగు అవసరాలుతీర్చే నీటిని సముద్రంపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల క్రితం గేటు విరిగిన నేటికీ గేటు ఏర్పాటు చేయకపోవడం వైకాపా ప్రభుత్వ వైఫల్యానికి నిలువుటద్దమని అన్నారు. 3 టీఎంసీలు నిల్వ ఉండాల్సిన ప్రాజెక్టులో 1.7టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉండడంతో ఈ ప్రాజెక్టు దిగువలో 80వేల ఎకరాలకు పైగా ఉన్న గుండ్లకమ్మ అయుకట్టు పరిధిలో మిర్చి,పొగాకు,మొక్కజొన్న సాగు చేపట్టడంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. 15-20 రోజుల్లో తడులకు నీళ్ళు అవసరమవుతాయని రైతులకు నీరు అందించే పరిస్థితి ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడున్నరేళ్ళకాలంలో గేట్లు కనీస మరమ్మత్తులు (మెయింటెనెన్స్)కు నోచుకోక వరదనీటికి కొట్టుకు పోయిందన్నారు. విరిగిన గేటును వెంటనే మరమ్మతులు చేపట్టక పోవడంతో పక్క గేట్లు నీటి ప్రవాహానికి దాదాపుగా అన్ని గేట్లు దెబ్బతిన్నాయని అన్నారు. గేట్లు ఏర్పాటు చేయకపోవడం కారణంగా రెండు నెలలుగా ఎగువ నుండి వచ్చిన దాదాపు 15టీఎంసీల నీరు సముద్రం పాలుచేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

**మత్స్యకారులు జీవనాధారం కోల్పోయారు!**

అధికారుల సమన్వయలేమి కారణంగా రాత్రికి రాత్రే వరదనీటి వృద్ధుడికి గుండ్లకమ్మ ప్రాజెక్టు పరిధిలో చేపల వేటతో జీవనం సాగిస్తున్న మత్స్యకారుల వలలు,పడవలు కొట్టుకుపోయి జీవనాధారం కోల్పోయారని కనీస నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని రవికుమార్ పేర్కొన్నారు. వైకాపాప్రభుత్వం ఏర్పడిననాటినుండి ప్రాజెక్టులు పర్యవేక్షణ నోచుకోలేదు. రాష్ట్రంలో మెకానికల్ వర్క్ షాపుల ఇంజనీర్లు ఏటా రెండుసార్లు ప్రాజెక్టులు తనిఖీ చేసి ఏఏపనులు చేయాలో సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు నివేదించాలి, కానీ ప్రస్తుత తనిఖీలు నామమాత్రంగానే సాగుతున్నాయి. కేంద్ర ఆకృతుల సంస్థ ఆధ్వర్యంలో డ్యాం భద్రతా కమిటీలు ఇచ్చే నివేదికలపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు శూన్యమని అన్నారు. డ్యాం గేట్ల నిర్వాహణకు ప్రాథమిక మరమ్మత్తు లైనటువంటి గ్రీజు వాడకం, తలుపులు ఎత్తేందుకు వీలుగా ఇనుప తీగలు,సులభంగా తిరిగేందుకు వాడే కాడ్మియం కాంపోనెంట్ సక్రమంగా వినియోగించలేని పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే గొట్టిపాటి పేర్కొన్నారు.



### గోదావరి జిల్లాలో

# రాయలసీమ తరహా ఫ్యాక్షన్

- తుని ఘటనను ఖండించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు



తుని(చైతన్యరథం) నవంబరు 18: తుని మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్, పోల్నాటి శేషగిరిరావుని దుండగులు కత్తితో దాడి చేసి హత్యాప్రయత్నం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. దుండగుల దాడిలో గాయపడిన శేషగిరిరావును ఆయన ఈ రోజు పరామర్శించారు.

ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకుల పైన దాడులు హత్యయత్నం చేసిన వారి పైన..ఆంధ్రజ్యోతి విలేకరిని చంపించిన వారికీ.. మంత్రి పదవులు ఇచ్చే ఏకైక ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అని, చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నించిన వారికి కేబినెట్ హోదా కల్పించారని అన్నారు. పులివెందుల సంస్కృతి గోదావరి జిల్లాల్లోకి తీసుకొచ్చిన ఘనత జగన్‌రెడ్డికే చెల్లించదన్నారు.

తునిలో ఇప్పటి వరకు ఇలాంటి ఘటన చోటుచేసుకోలేదని, విలేకరి హత్య కేసును తారుమారు చేయడానికే వైసీపీ నేతలు ఈ దాడికి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. శేషగిరి హత్య కేసులో పరోక్షంగా సాయం చేసిన ఆ ఇద్దరి సి.ఐలను వెంటనే సస్పెండ్ చేయాలని, దాడి వెనుక ఉన్న వారి పేర్లు బయటపెట్టాలని దేవినేని ఉమా డిమాండ్ చేశారు. పోలీసులు ఖాకీ చొక్కా తీసేసి వైసీపీ కుండువా కప్పుకుంటే మంచిదని, 14 ఏళ్ళు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై దాడి జరిగిన కేసులు ఇంత వరకు సంబంధిత నేరస్థులతపై 307 సెక్షన్ కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు.

వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తోందని, ప్రశాంతతకు మారుపేరు అయినా తూర్పుగోదావరి జిల్లాని నాశనం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వనికి దక్కుతుందన్నారు. ఎవరికీ పదవులు శాశ్వతం కాదని, టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు హత్యలను ప్రోత్సహించలేదన్నారు. ఈ హత్య రాజకీయలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, బటన్‌రెడ్డిని ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఉమా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రకరకాల పేర్లతో..
గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి
చార్టెడ్ ఫ్లైట్‌లో వెళ్తున్న
ఈ ఏ2 ఎవరు?
గన్నవరం రహస్యం
బెజవాడ-ఢిల్లీ చార్టర్డ్ విమానాల్లో సూట్‌కేసుల తరలింపు?
వెళ్లేటప్పుడు పెద్దపెద్ద వాటితో..
వచ్చేటప్పుడు ఉత్త చేతులతో!
వి. సాయి
సాయి విజయ్
V.S. రెడ్డి
S. విజయ్
విజయసాయి
వి. వి. సాయి
న్నాయని సమాచారం. చార్టర్ విమానాలు నడుపుతున్న కనికా రెడ్డి బంధువు కూడా 'సాయి' అని ఒకసారి, 'విజయ్' అని మరోసారి, 'ఎస్.విజయ్' అని ఇంకోసారి, 'వీఎస్ రెడ్డి' అని కూడా విమానం అద్దెకు తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే ఓ నాయకుడు నేరుగా
ఎందుకిలా చేస్తున్నాడు?